పేజీలు :12
వేల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 48 | మంగళవారం 19-5-2026 | పేజీలు 12 | వేల 5/-

## నక్సల్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం: షా

### ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు సన్మానం



**హైదరాబాద్, మే 18 మీడియా టుడే**
దేశంలో వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే తమ సంకల్పమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీసు ఉన్నతాధికా రులను ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్పూర్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన సన్మానించారు. తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు, మాజీ డీజీపీ బి. శివధర్‌రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్, గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజిగిరి కమిషనర్, మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్‌షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ.. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలని తాము నిర్ణయించినప్పుడు చాలామంది సందేహాలు వ్యక్తం చేశారని, కానీ, స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందు వెళ్ళామని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చరిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. దేశ ప్రజలు 1970 నుంచి దాదాపు మూడు తరాల పాటు నక్సలిజం అనే పీడకలను చవిచూశారని ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతంతో అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని ఆయన గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే ఈ విజయం సాధ్యమైందని అమిత్‌షా పేర్కొన్నారు.

## యాసంగి ధాన్యం సేకరణ

# 40 లక్షల టన్నులు

### 5.5 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 6,556కోట్లు.. ఈ సీజన్‌లో 90లక్షల టన్నులు సేకరించే అవకాశం

**గత ఏడాది రికార్డును తిరగరాయనున్న ప్రభుత్వం**

**ఐదేళ్ల ధాన్యం కొనుగోళ్ల లెక్కలు వెల్లడించిన సర్కారు**

**హైదరాబాద్, మే 18 మీడియా టుడే**
యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. 5.50 లక్షల మంది రైతులకు కనీస మద్దతు ధర కింద రూ.6,556 కోట్లు చెల్లించినట్లు పేర్కొంది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 6.20 లక్షల టన్నులు, నల్లగొండ జిల్లాలో 5.51 లక్షల టన్నులు, కామారెడ్డి జిల్లాలో 3.03 లక్షల టన్నులు, సూర్యాపేటలో 2.70 లక్షల టన్నులు, పెద్దపల్లిలో 2.20 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపింది.

ఈ 5 జిల్లాల్లో అత్యధికంగా ధాన్యం కొనుగోళ్లు జరిగాయని వివరించింది. మిగిలిన 27 జిల్లాల్లో(హైదరాబాద్ మినహా) ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, ఈ సారి రికార్డుస్థాయిలో ధాన్యం సేకరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇప్పటివరకు 11 లక్షల టన్నుల సన్నధాన్యం, 29 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపింది. పీఏసీఎ?సలు నిర్వహిస్తున్న 4,455 కేంద్రాల్లో 24 లక్షల టన్నులు, ఇందిరా క్రాంతి పథం(ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3,563 కేంద్రాల్లో 14 లక్షల టన్నులు, 557 ఇతర కొనుగోలు కేంద్రాల్లో 2 లక్షల టన్నుల ధాన్యం సేకరించినట్లు పేర్కొంది. కేంద్రాల వద్ద 18.6 కోట్ల గోనెసంచులు అందుబాటులో ఉంచామని, ధాన్యం రవాణాకు 12 వేల వాహనాలు వినియోగించామని వివరించింది.గత ఐదేళ్లలో యాసంగి సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యం,



రైతులకు చెల్లించిన సొమ్ము... తదితర వివరాలను రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ లెక్కలు పరిశీలిస్తే... ఐదేళ్లలో గత ఏడాది (2024-25లో) కాంగ్రెస్ హయాంలో అత్యధికంగా 74.22 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. బీఆర్ఆర్ హయాంలో 2022- 23 యాసంగిలో సేకరించిన ధాన్యం 66.84 లక్షల టన్నులు కాగా, ఆ రికార్డును గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం తిరగరాసింది. ప్రస్తుత యాసంగిలో అంతకుమించి ధాన్యం సేకరణను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా... మరో 50 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంగా పెట్టుకోవడం గమనార్హం. ఈ మేరకు మొత్తం 90లక్షల టన్నుల ధాన్యం సేకరిస్తే... గత ఏడాది రికార్డు కూడా తుడిచిపెట్టుకు పోనుంది. అదే సమయంలో రైతులకు చెల్లించే మొత్తం కూడా రూ.20 వేల కోట్లు దాటే అవకాశం ఉంది.

## బెంగాల్‌లో కొత్త సంక్షేమ పథకాల అమలు

**జూన్ ఒకటి నుంచి అన్నపూర్ణ పథకం ప్రారంభం**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం**

**కోల్‌కతా, మే 18 మీడియా టుడే**
పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపై కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి సువేందు అధికారి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో మహిళలు, ఉద్యోగులు, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన పలు అంశాలకు ఆమోదం తెలిపారు. జూన్ ఒకటి నుంచి ఈ నిర్ణయాలను అమల్లోకి తీసుకురానున్నారు. మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా 'అన్నపూర్ణ' పథకానికి ఆమోదం తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ప్రతి నెల మూడు వేల రూపాయల ఆర్థిక సాయం అందించనున్నారు. ఇప్పటికే అమలులో ఉన్న లక్ష్మీ భండార్ పథకం లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగిలిన అర్హుల కోసం త్వరలో ప్రత్యేక పోర్టల్ కూడా ప్రారంభించనున్నారు. మహిళల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా జూన్ ఒకటి నుంచి అందించనున్నారు. మహిళలపై ఆర్థిక భారం తగ్గించడమే ఈ నిర్ణయం వెనుక ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది. మహిళల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ఏడో వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో



నిర్ణయించారు. కేంద్ర ఉద్యోగుల మాదిరిగా వేతనాల్లో వ్యత్యాసాన్ని తగ్గించే దిశగా ఈ చర్య తీసుకుంటున్నట్లు సమాచారం. ఉద్యోగుల పలు డిమాండ్లను పరిశీలిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అదేవిధంగా ఓబీసీ సంక్షేమ పథకాల అమలుకు కొత్త కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కొత్త విద్యుత్ బస్సుల కొనుగోలుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఆరోగ్య సేవల విస్తరణకు చర్యలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు మత ఆధారిత సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలను జూన్ ఒకటి నుంచి నిలిపివేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై వేగంగా ముందుకు సాగుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అమెరికా-ఇరాన్ శాంతి చర్చల్లో కీలక మలుపు

**పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో కొత్త ప్రతిపాదన**

**తాత్కాలిక కాల్పుల విరమణ మధ్య చర్చలు కొనసాగింపు**

**సమయం తక్కువంటూ ఇరు దేశాలకు హెచ్చరికలు**

**న్యూఢిల్లీ, మే 18 మీడియా టుడే**
పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులకు ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాతో శాంతి చర్చల కోసం ఇరాన్ సవరించిన ప్రతిపాదనను పంపినట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ ద్వారా ఈ ప్రతిపాదన అమెరికాకు చేరినట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ కొనసాగుతోంది. చర్చల ప్రక్రియలో పాకిస్థాన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. చర్చలకు సంబంధించిన వర్గాలు "సమయం చాలా తక్కువ" అని వ్యాఖ్యానించినట్లు సమాచారం. శాంతి చర్చలు కీలక దశలో ఉన్నప్పటికీ ఇరు పక్షాలు తమ డిమాండ్లలో తరచూ మార్పులు చేస్తుండటం వల్ల చర్చలు మరింత క్లిష్టంగా మారుతున్నాయని పేర్కొన్నారు. మరోవైపు అమెరికా పంపిన శాంతి ప్రతిపాదనపై తాము స్పందించినట్లు ఇరాన్ ప్రకటించింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య సందేశాల మార్పిడి కొనసాగుతోందని వెల్లడించింది. యుద్ధాన్ని ముగించే దిశగా ప్రస్తుతం చర్చలు సాగుతున్నప్పటికీ కొన్ని ప్రధాన అంశాలపై ఇంకా విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం.ఇరాన్ మీడియా కథనాల ప్రకారం అమెరికా కొన్ని కీలక షరతులు ముందుంచినట్లు తెలుస్తోంది. అణు కార్యక్రమం, ఆంక్షలు,



ప్రాంతీయ భద్రత వంటి అంశాలు చర్చల్లో ప్రధాన అడ్డంకులుగా ఉన్నాయని సమాచారం. ఇరాన్ కూడా తన ఆందోళనలను స్పష్టంగా అమెరికా దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొంది. ఈ పరిణామాల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సమయం వేగంగా గడుస్తోందని, చర్చల్లో త్వరగా ముందడుగు పడాలని ఆయన వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదుర్చుకోవడంలో ఆలస్యం పరిస్థితులను మరింత సంక్లిష్టం చేస్తుందని హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా తెలిపింది. ఈ ఏడాది ప్రారంభమైన ఉద్రిక్తతల తర్వాత పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్రంగా మారాయి. ప్రస్తుతం జరుగుతున్న శాంతి ప్రయత్నాలు ఫలిస్తే ప్రాంతంలో ఉద్రిక్తతలు తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే చర్చలు విజయవంతమవుతాయా లేదా అన్నది రానున్న రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కేరళ సీఎంగా వీడీ సతీశన్

# ప్రమాణం స్వీకారం

- యూడీఎఫ్ ప్రభుత్వానికి శ్రీకారం
- ఇరవై మంది మంత్రులతో కొత్త మంత్రివర్గం కొలువు
- పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు



**తిరువనంతపురం, మే 18: మీడియా టుడే**
కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ సోమవారం తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు పలువురు జాతీయ నాయకులు పాల్గొన్నారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ తదితరులు కార్యక్రమానికి విచ్చేశారు. వీడీ సతీశన్‌తో పాటు మొత్తం ఇరవై మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో పద్నాలుగు మంది తొలిసారి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు, మిత్రపక్షాల ప్రతినిధులకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. రాష్ట్ర రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఈ మంత్రివర్గాన్ని రూపొందించినట్లు సమాచారం. కొత్త ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియ మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చలకు దారితీసింది. ఎన్నికల ఫలితాల అనంతరం ముఖ్యమంత్రి పదవికి పలువురు సీనియర్ నేతల పేర్లు వినిపించాయి.

## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక మలుపు

**కేసు విచారణకు కొత్త న్యాయమూర్తి నియామకం**

**జస్టిస్ స్వర్ణకాంత శర్మ తప్పుకోవడంతో మార్పు**

**మంగళవారం నుంచి జస్టిస్ మనోజ్ జైన్ విచారణ**

**న్యూఢిల్లీ, మే 18 మీడియా టుడే**
ఢిల్లీ లిక్కర్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇకపై ఈ కేసును జస్టిస్ మనోజ్ జైన్ విచారించనున్నారు. అనేక నాటకీయ పరిణామాల మధ్య ఈ కేసు విచారణ నుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తప్పుకోవడంతో ఢిల్లీ రాజకీయ వర్గాల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ కేసు ఢిల్లీ హైకోర్టులో విచారణ దశలో ఉంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు నేతలు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కూడా ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరిగా ఉన్నారు. ఇటీవల ఈ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సహా పలువురిపై సీబీఐ మోపిన అభియోగాలను ట్రయల్ కోర్టు కొట్టివేసింది. దీంతో నిందితులు బెయిల్‌పై విడుదలయ్యారు. అయితే ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణను ఇంతకుముందు జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఆధ్వర్యంలోని బెంచ్ నిర్వహించింది. అయితే ఆమె విచారణపై కేజ్రీవాల్ సహా నిందితులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ నిష్పక్షపాతంగా జరగదని ఆరోపిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. ఇదే సమయంలో గత



విచారణకు సంబంధించిన వీడియోలు, చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం వివాదానికి దారితీసింది. కోర్టు గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించారని జస్టిస్ స్వర్ణకాంత శర్మ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ అంశంపై కూడా కేసు నమోదైనట్లు తెలిసింది. ఈ పరిణామాల మధ్య జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ నుంచి తప్పుకోవడం కీలక మలుపుగా మారింది. ఇప్పుడు జస్టిస్ మనోజ్ జైన్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ కేసును మంగళవారం విచారించనుంది. ఈ విచారణపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు

**రాయికల్-మీడియా టుడే-మే 18:**
రాయికల్ పట్టణంలోని ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు.. పట్నాలు ఈ నెల 20నుంచి నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 20న గంగస్నానలు, పూజ...21నుండి 23వరకు జోగు కార్యక్రమము... 24 సాయంత్రం 5గంటల నుండి పోచమ్మ బోనాలు...25న పుట్ట బంగారం, మహా అన్న ప్రసాదం, లంద పూజ, రాత్రి ఎల్లమ్మ బోనాలు... 26న శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బండి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# అభివృద్ధి పనుల పేరుతో ప్రజాధనం నిలువు దోపిడి ...

**పట్టణ నడిబొడ్డున రోడ్డు నిర్వాకం- అధికారుల పర్యవేక్షణ కరువు**

**ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు- మాన్యువల్ గా బీటీ రోడ్డు వేయడం వల్ల రోడ్డు నాణ్యత దెబ్బతింటుంది**

**గతంలో ఇలాంటి సంఘటనలు జరిగాయి - మళ్లీ అవి పునరావృతం కాకుండా చూడాలి**

**ఇకనైనా పనులు పర్యవేక్షించాలని కోరుతున్న ప్రజలు**





**జగిత్యాల మీడియా టుడే- మే 18**

మున్సిపల్ పరిధిలో రోడ్లు వేయడం, డ్రైనేజీలు నిర్మించడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం ఇవన్నీ కూడా ప్రజలకు మౌలిక వసతుల కల్పన మరియు పట్టణ ప్రగతికి ఆయువుపట్టు లాంటివి.. స్థానిక ఎమ్మెల్యే కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పలుమార్లు చెప్పడమే కాకుండా అందుకు సంబంధించిన నిధులను కూడా మంజూరు చేయిస్తున్నారు..అయితే అభివృద్ధి పేరుతో కొంతమంది గుత్తేదారులు ఇష్టానుసారంగా పనులను తూతూ మంత్రంగా పూర్తి చేస్తున్నారు.. వివరాల్లోకి వెళితే జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన 11వ వార్డులో, మరియు పార్క్ పక్క గల్లి లో ఇటీవల డాంబర్ రోడ్డు (బి. టి) వేస్తున్నారు.. అయితే రోడ్డు వేసేటప్పుడు హాట్ మిక్స్ ప్లాంట్ ద్వారా డాంబర్ తీసుకువచ్చి రోడ్డుకు వినియోగించాల్సి ఉంటుంది...కానీ ఇక్కడ మాత్రం మాన్యువల్ గా డాంబర్ తీసుకువచ్చి రోడ్లు వేస్తున్నారు.. ఇలా చేయడం వల్ల రోడ్డు యొక్క నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది.. గతంలో ఇలాంటి రోడ్లు పట్టణంలో వేయడం వలన రోడ్ల నాణ్యత దెబ్బతిన్నదని అప్పటి కౌన్సిలర్లు మున్సిపల్ డి.ఈ. దృష్టికి తీసుకువచ్చి పనులు ఆపి వేయించాలని కోరగా మళ్లీ వాటికి మరమ్మత్తులు చేస్తామని లేదా రోడ్లు వేస్తామని అన్నారు ఆ విషయం అప్పటికి సద్దుమణిగింది.. మళ్లీగత 4 రోజుల క్రితం 11 వ వార్డు రోడ్ కు సంబంధించి, మళ్ళీ ఈ రోజు పార్క్ పక్క గల్లి కి సంబంధించి కూడా ఇలా మాన్యువల్ గా డాంబర్ తీసుకువచ్చి రోడ్డు వేస్తున్న విషయం మున్సిపల్ కమిషనర్ దృష్టి కి తీసుకెళితే ఇంజనీరింగ్ అధికారుల తో మాట్లాడతా అని అన్నారు..కానీ రోడ్డు వేస్తున్నప్పుడు సంబంధిత శాఖ అధికారులు రోడ్డు నాణ్యతను పరిశీలించాల్సి ఉంటుంది.. రోడ్డు పై 40ఎం ఎం, 20ఎం ఎం కంకర సరైన మోతాదులో వినియోగించారా లేదా.? చిప్స్ ఎంత మొత్తంలో వినియోగించారు.. అసలు ఇప్పటికే దెబ్బతిన్న పాత రోడ్డును చదును చేశారా..? లేక పూర్తిగా తొలగించి దానిపై మట్టి (మొరం) వేశారా..? ఆ తర్వాత రోడ్డు రోలర్ తో మొరం చదును చేసి 40ఎం. ఎం. 20 ఎం. ఎం కంకర వేయాలి.. చిప్స్ తగిన మోతాదులో రోడ్డుపై వినియోగించాలి ఇవన్నీ సంబంధిత శాఖ ఇంజనీర్ అధికారుల పర్యవేక్షణ లో జరగాల్సి ఉండగా అవేమీ లేకుండా రోడ్డు వేయడం..? దీనిపై మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే కూడా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మాట్లాడతా అని చెప్పడం కోస మెరుపు..ప్రజాధనం ఇలా నాణ్యతలేని పనుల వలన ఏ విధంగా రోడ్డు పాలవుతుందో జగిత్యాల పట్టణ నడిబొడ్డున జరుగుతున్న ఈ అభివృద్ధి పనులను చూస్తుంటే మనకు కనిపిస్తుంది.. అంతేకాకుండా ఇలా రోడ్లువేయడం వలన చెడిపోతే దానికి బాధ్యులు ఎవరని జగిత్యాల పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.. ఇకనైనా రోడ్డు మాన్యువల్ గా కాకుండా హాట్ మిక్స్ ప్లాంట్ ద్వారా డాంబర్ సేకరించి వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..





# ప్రభుత్వం దృష్టికి ఆశా వర్కర్ల సమస్యలు

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 18 :**

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆశా వర్కర్లు అందించిన వినతిపత్రాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడమే కాకుండా న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు తనవంతు తోడ్పాటునందిస్తానన్నారు. ఇదిలా ఉండగా, ఆశా వర్కర్ల వేతనాలకు 18వేల రూపాయలకు స్థిరీకరిస్తూ ప్రతినెలా ఒకటవ తేదీన చెల్లించాలని ఆ వినతిపత్రంలో ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నామని, ఇప్పటి వరకు వేతన స్థిరీకరణ చేయని కారణంగా అన్యాయానికి గురవుతున్నామని, 18వేలకు వేతనాలు పెంచాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నేతనాలు పెంచడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశావర్కర్లు కోరారు. అంతేకాకుండా 50 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లించాలని, ఆదివారం సెలవుదినంగా ప్రకటించాలని, పండుగలకు సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆశాలకు ప్రత్యేకంగా రెస్టు రూములు ఏర్పాటు చేయాలని, ఆశాలకు పనిభారం తగ్గించాలని, పారితోషికం లేని పనులు చేయించకూడదని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫాం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సారిక, తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు రజిత తోపాటు సుమారు 50 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అధికారుల సూచనలు

**ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలి- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమైన పత్రాలను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో భద్రపరచుకోవాలి.**

**-వర్షాకాలం సీజన్‌కు ముందస్తు సన్నద్ధతలో భాగంగా విజయవంతంగా ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ.**

**-మున్నేరు వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్, ఎవాక్యుయేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని, విపత్తుల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగాన్ని మాన్సూన్ సీజన్‌కు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు చేపట్టిన ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని మున్నేరు పరివాహక ప్రాంతంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్.డి.ఎం.ఏ) మార్గదర్శకాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ ఎక్సర్సైజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూవరదల వంటి విపత్తుల సమయంలో అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు. సాధారణంగా ప్రజలు నీరు కళ్లకు కనిపించే వరకు ఇళ్లను ఖాళీ చేయరని, ఈ ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు అధికారికంగా ఎవాక్యుయేషన్ సూచనలు ఇచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.వర్షాకాలంలో సంభవించే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందిన వెంటనే వివిధ శాఖలు ఏ విధంగా స్పందించాలి, ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, రెస్క్యూ బృందాలు ఎలా పనిచేయాలి, రిలీఫ్ క్యాంపులను ఎలా నిర్వహించాలి వంటి అంశాలపై స్టెప్ బై స్టెప్ విధానంలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, టిఎస్టిడి, అగ్నిమాపక, పశుసంవర్ధక శాఖ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సాధన నిర్వహించి నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవచ్చన్నారు.అంతకుముందు మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగ వరదల కారణంగా మున్నేరు పరివాహక ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్ సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేసింది. స్థానికంగా ఉన్న ఆపద మిత్ర వాలంటీర్ల సహకారంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేర్చడం జరిగింది. రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ బాధితులకు అందించాల్సిన ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.వరదల సమయంలో ప్రజలు ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, భూ పత్రాలు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయంలో వెంట తీసుకుని వెళ్లేందుకు ప్రతి కుటుంబం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు.ప్రజల్లో విపత్తుల నిర్వహణపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవగాహన వీడియోలు రూపొందించి వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలు అందించేలా మాక్ ఎక్సర్సైజ్ చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డిఆర్ఎఫ్ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ బి. మరియాదాస్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఏఎంవిఐ, టీజీ ఎన్పిడిసిఎల్, వైద్య, ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, మునిసిపల్, రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, రెస్క్యూ బృందాలు, ఆపద మిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 18 :**

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపులో భాగంగా మొత్తం 36,300 సీట్లకు గానుమొదటి విడతలో కేటాయించిన 5,492 సీట్లలో ప్రభుత్వ కళాశాలల్లో 346 మంది విద్యార్థులకు సీట్లు లభించాయి. అలాగే మూడు ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలల్లో 2,349 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించగా, ప్రైవేట్ కళాశాలల్లో 2,797 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి తమ సీట్లను రిజర్వ్ చేసుకోవాలని, లేకపోతే వారి సీటు రిజిస్ట్రేషన్ రద్దు అవుతుందని విశ్వవిద్యాలయ దోస్త్ కోఆర్డినేటర్ డా. మహమ్మద్ జాఫర్ తెలియజేశారు.

## ఆర్ఎంపి కృష్ణ మృతి బాధాకరం



**నడిగూడెం, మే 18(మీడియా టుడే):-**

మండల కేంద్రంలో 35 సంవత్సరాలుగా ఆర్ఎంపీగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలు మన్నలు పొందిన వ్యక్తి ఆర్ఎంపి కృష్ణ అని, కృష్ణ మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మృతుని నివాసం వద్ద ఆయన పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. . నివాళులర్పించిన వారిలో అనంతల మహేష్, దాసరి శ్రీను, ఎస్కే. జలీల్, కన్నబోయిన మురళీకృష్ణ, మేకల వీరబాబు, బడేటి శ్రీనివాస్, తదితరులు నివాళులర్పించారు

## అలియాబాద్, కంది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్.





**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అలియాబాద్, కంది గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., మరియు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్., సందర్శించారు.ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా పరమైన ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. అవసరాన్ని బట్టి రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విక్రయించకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయం

**మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**

**ఎన్‌సీసీ సంస్థ ఆర్థిక సహకారంతో**

**కోటి రూపాయల అంచనా వ్యయంతో అదనపు గదుల నిర్మాణం**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో. మే 18.**

సంగారెడ్డి జిల్లా, గుమ్మడి దల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ సంస్థ ఆర్థిక సహకారంతో సుమారు కోటి రూపాయల భారీ అంచనా వ్యయంతో నిర్మించనున్న అదనపు అంతస్తు గదుల నిర్మాణ పనులను సోమవారం ఆయన వార్డు కౌన్సిలర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు మున్సిపాలిటీ తరపున ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలలో నానాటికీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కోటి రూపాయల వ్యయంతో అదనపు గదుల నిర్మాణానికి ఎన్‌సీసీ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపాలు లేకుండా, నిర్దేశిత గడువులోనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ?ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి , వార్డు కౌన్సిలర్లు రమేష్ , కుమార్ గౌడ్ , చక్రపాణి , సంజీవరెడ్డి , కిషన్ , కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మహేష్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- మల్లెపోగు విజయరాజు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఏర్పాటు**

**- కీలక పదవులకు నేతల నియామకం**



**ఉప్పల్, మే 18 (మీడియా టుడే ప్రతినిధి):** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్షులు మల్లెపోగు విజయరాజు ఆధ్వర్యంలో జిల్లా కమిటీని అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శీలం అనిత రెడ్డి, మూడో జోన్ ఇంచార్జ్ బానోత్ రవీంద్ర నాయక్, మేడ్చల్ పార్లమెంట్ ఇంచార్జ్ కసుకుర్తి శ్రీహరి తదితరులు హాజరై కమిటీ నిర్మాణాన్ని పర్యవేక్షించారు.జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులుగా కొండా అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా సుక్క దయానంద్, కోశాధికారిగా కొప్పు రాజయ్యలను నియమించారు.అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎస్ కె వలి, ఏరా గోవర్ధన్లను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మల్లేష్, ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు బింద్రాల నర్సింగ్ రావు, ఉప్పల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మస్కా రమేష్, బోట్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని నాయకులు తెలిపారు.

# డ్వాక్రా మహిళల ఆరోగ్య రక్షణ కోసమే "హెల్త్ మిషన్-100"

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, మే18.**



తెలంగాణలోని డ్వాక్రా (స్వయం సహాయక సంఘాల) మహిళల సంపూర్ణ ఆరోగ్య రక్షణ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం "హెల్త్ మిషన్-100" (100 రోజుల ఆరోగ్య మిషన్) అనే బృహత్తర కార్యక్రమం ద్వారా ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తుందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా గ్రామణాభివృద్ధి శాఖ, కంది మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లో కంది గ్రామ పిహెచ్సి లో ఏర్పాటు చేసిన వైద్య పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో సాధారణంగా వచ్చే బిపి, సుగర్, థైరాయిడ్, రక్త హీనత వంటి 30 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతీ మహిళ కు క్యుఆర్ కోడ్ తో కూడిన "డిజిటల్ హెల్త్ కార్డ్" రూపొందించి ప్రభుత్వ పోర్టల్ లో భద్రపరుస్తారని వివరించారు. దీనివల్ల భవిష్యత్తు లో ఏ ఆసుపత్రికి వెళ్ళిన వారి పూర్తి ఆరోగ్య చరిత్ర అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలకు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు.ఈ కార్యక్రమం లో కంది గ్రామ సర్పంచ్ శ్రీరామ్, ఉప సర్పంచ్ ఖాన్, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# నేడు జిన్నారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

**ఉదయం 10 గంటలకు జిన్నారం పురపాలక సంఘ కేంద్రంలో కార్యక్రమం**

**సంగారెడ్డి జిల్లా, బ్యూరో మీడియా టుడే:మే 18,**

నగరాభివృద్ధి కింద మంజూరైన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు జిన్నారం పురపాలక సంఘ కేంద్రంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, మంత్రి దామోదర రాజనర్సింహ, గూడెం మహిపాల్ రెడ్డి,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు వంటేరు యాదవరెడ్డి, చిన్న మైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్య హాజరుకానున్నారు.అలాగే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు వెల్లడించారు.

# 5కే మారథాన్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
**ఆదిలాలాబాద్ మే 18**



ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 5కే మారథాన్ కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మారథాన్లో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి ఆయన పాల్గొని యువతలో ఆరోగ్య చైతన్యం, క్రీడాస్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరాన్ని తెలిపారు.ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతను మంచి మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువత, క్రీడాకారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, మే 18.**

ఆత్మస్థైర్యం తో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఎంతో మంది దివ్యాంగులు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని ١+××జ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ,ా౨ావీ×జూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వినికిడి పరికరాలను , వీల్ చైర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నిర్మలా జగ్గారెడ్డి సూచించారు.ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు సంగీతా మహేష్, యశోద , విద్యాశాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు

**-రెండు సంవత్సరాల కాలంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.**

**-గ్రామంలో కళకళలాడుతున్న వీధిలైట్లు.**

**-డ్రైనేజీ లో ఉన్న మురికి నీటిని బయటికి పంపించేందుకు 40 బుర్రలు ఏర్పాటు.**

**-కాంగ్రెస్ వార్డు మెంబర్లు తప్పుడు ఆరోపణలు సరికావు.**

**-ఆళ్లపాడు గ్రామ అభివృద్ధే నా లక్ష్యం గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గ్రామపంచాయతీ పాలకవర్గంపై సర్పంచ్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్లు తప్పుడు ఆరోపణలు అసత్య ప్రచారాలు మానుకోవాలని ఖండించారు. మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరావు, మాట్లాడుతూ. గ్రామంలో కొత్త పాలకవర్గం ఏర్పడిన దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన వ్యక్తులు కొన్ని శక్తులు అడుగడుగునా అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారు శనివారం వార్త కథనంలో సోషల్ మీడియాలో సోషల్ మీడియాలో వచ్చినటువంటి వార్తలు వాస్తవం కాదని బహిరంగ చర్చకు సిద్ధమని పంచాయతీ నిధులు దుర్వినియోగం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రెండు సంవత్సరాల కాలంలో డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని సర్పంచ్ నాగేశ్వరావు, ఖండించారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో పాలకవర్గం లేక అభివృద్ధి కుంటుపడింది డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది పారిశుధ్య పనులు అసలే జరగలేదు మురికి కోపంగా ఉండేవి వీధి దీపాలు లేక గ్రామం అంధకారంలో ఉండేది చెత్త బండికి డీజిల్ లేక తిప్పే పరిస్థితి కూడా లేదు ఆ లాంటి పరిస్థితుల్లో కొత్త పాలకవర్గం ఏర్పడిన తర్వాత గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయడం కోసం 40 బుర్రలు తీసుకువచ్చి డ్రైనేజీ నీరు పోయేటట్టు ఏపించడం జరిగిందని



గ్రామంలో వీధి దీపాలు మంచినీటి సమస్య 95% తీర్చడమైనది అట్లాగే గ్రామంలో ఉన్నటువంటి చేతిపంపు అన్నిటినీ బాగు చేయటం జరిగిందని చెత్త బండి కూడా అన్ని వార్డులో తిప్పుతున్నటువంటి పరిస్థితి అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తూ గ్రామంలోనే అలజల్లు సృష్టించాలని లేని సమస్యలు ఉన్నట్టుగా సోషల్ మీడియాలో పెడుతూ అసత్య ఆరోపణలు చేస్తున్నారు వీటన్నిటిని గ్రామ సర్పంచ్ మీ ఆరోపణలు నిరాధారం అని ఖండిస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు అందుబాటులో ఉంటున్నాడని తెలిపారు .కొందరు కావాలని కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో పెట్టి పంచాయతీ కార్యదర్శిని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది కార్యదర్శి వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి ఒక మెమోరాండం కూడా ఇవ్వటం జరిగిందని అదే రోజు పెన్షన్లకు సంబంధించి న ఫోటోలు కూడా తీశారని వారు కావాలని సోషల్ మీడియాలో పెట్టిన అన్ని కూడా అసత్య ఆరోపణలని సర్పంచ్ ఘాటుగా ఖండించినారు. కార్యక్రమంలో గ్రామస్తులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం ఏకగ్రీవ ఎన్నిక



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆయనతోపాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పసుపులేటిదేవేంద్రం, కోశాధికారిగా మదూరి పూర్ణచంద్రరావు, గౌరవ అధ్యక్షుడిగా కొత్త సీతారాములు ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్లో సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన నాయకులంతా అధ్యక్షుడు ఎంపిక నిర్ణయాన్ని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిర్ణయానికి వదిలేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆ మేరకు జిల్లాస్థాయిలో సంఘం నిర్మాణం, భవిష్యత్ అవసరాలు, సమస్యలపై చురుకుగా స్పందించే తత్వం కలిగిన శీలంశెట్టి వీరభద్రం పేరు ఆయన ప్రకటించగా సభ్యులంతా హర్షద్వానాలతో అంగీకారం తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలైన యువజన, మహిళా విభాగాలకు సైతం ఏకగ్రీవంగా కమిటీలను ఎన్నుకున్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా తోట రమేష్, ప్రధాన కార్యదర్శిగా మాటేటి కిరణ్ కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పగడాల మంజుల, తోట సుజలా రాణి ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రముఖులు మేకల బిక్షమయ్య,ఆర్జెసి కృష్ణ, కనకం జనార్ధన్, పొదిల రవికుమార్, శెట్టి రంగారావు, లక్కినేని రఘు, గీతా వెంకన్న, పొన్నం వెంకటేశ్వర్లు, బచ్చు విజయ్ కుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, వివిధ నియోజకవర్గాల బాధ్యులు ఆళ్ల కృష్ణ, మారిశెట్టి వెంకటేశ్వరరావు, తోట గణేష్, మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, మాటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో యువత భవిష్యత్తు అంధకారంలోకి ఏఐవైఎఫ్ తీవ్ర విమర్శలు

**- ఉద్యోగాల మోసం, ప్రైవేటీకరణతో యువతను దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కల్లూరు ధర్మేంద్ర**

**ఉప్పల్, మే 18 (మీడియా టుడే ప్రతినిధి):**

దేశ యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం, పది సంవత్సరాలు గడిచినా నిరుద్యోగ యువతకు తీవ్ర నిరాశ, మోసం, అన్యాయం మాత్రమే మిగిల్చిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు.ఢిల్లీలోని అజయ్ భవన్లో జరిగిన ఏఐవైఎఫ్ జాతీయ సమితి సమావేశంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర నివేదికను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ ఉద్యోగ అవకాశాలను తగ్గిస్తున్నారని, మరోవైపు నీట్, రైల్వే, బ్యాంకింగ్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా ప్రశ్నపత్రాల లీకులు జరుగుతూ యువత భవిష్యత్తు నాశనం అవుతోందని ఆయన ఆరోపించారు.విద్యను వ్యాపారంగా మార్చి కొత్త విద్యా విధానం పేరుతో పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాలను పెంచి యువతను చౌక కూలీలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు.రైల్వేలు, ఎల్ఐసీ, బ్యాంకులు, పోర్టులు, విమానయాన సంస్థలు వంటి ప్రజా రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ లక్షలాది ఉద్యోగ అవకాశాలను కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తోందని తెలిపారు. అగ్నిపథ్ వంటి పథకాల ద్వారా యువత భవిష్యత్తును నాలుగేళ్ల ఒప్పందాలకు పరిమితం చేస్తోందని ఆయన అన్నారు.ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, పరీక్షా పత్రాల లీకులపై




సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.యువత భవిష్యత్తును కార్పొరేట్ లాభాల కోసం తాకట్టు పెట్టే బీజేపీ ప్రభుత్వానికి దేశ యువత తగిన గుణపాఠం చెబుతుందని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లు పరిశీలన

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ - ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే18:** కాళేశ్వరం వద్ద మే 21 నుండి జూన్1వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్తో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రధాన ఘాట్ను పరిశీలించిన కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం గోదావరినదిలోక్వయర్ మ్యాట్ ఏర్పాటుచేయాలని,పారిశుద్ధ్య పనులను వేగవంతంచేసి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు.భక్తులు సమాచారం తెలుసుకునేలా తగిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం హెలిప్యాడ్ను పరిశీలించి, హెలిప్యాడ్ చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటుచేయడం, నీరు చల్లడం, ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిపై నిరంతరం నీటిని చల్లుతూ ఉండాలని ఆదేశించారు.అలాగే హెలిప్యాడ్ వద్ద పెయింటింగ్, రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.తరువాత సరస్వతి ఘాట్ను పరిశీలించిన కలెక్టర్ భక్తులు బట్టలు మార్చుకునే గదులు, షవర్స్ ట్యాప్స్ వంటి సదుపాయాలను పరిశీలించారు. గోదావరి నదిలో నీటి మట్టాన్ని పరిశీలించి,భద్రతాచర్యలల్లో భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రతి 50 మీటర్లకు బ్యారికేడ్లు ఏర్పాటు చేసి,గజ ఈతగాళ్లను నియమించాలని సూచించారు.ఘాట్ మెట్లపై వేసిన అచ్చుల డిజైన్లకు రంగులు వేయాలని, సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అలాగే స్టాల్స్ ఏర్పాటు చేయుచున్న ప్రాంతాన్ని,టెంట్ సిటీ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు.మ్యూజియాన్నిపరిశీలించినకలెక్టర్సమయం తక్కువగా ఉన్నందున ముఖ్యమైన పనులనుత్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతివిగ్రహం వద్ద పూర్తి సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, విద్యుత్తు, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేపుజరగబోయేమెడికల్షాపుల బంద్ జయప్రదం చెయ్యండి

**నేలకొండపల్లి మెడికల్ షాపుల సంఘంకార్యదర్శి - పగిడిమర్రివెంకటేశ్వరరావు**

**నేలకొండపల్లిమే18మీడియాటడే**

ఆన్లైన్లో మందుల అమ్మకాలనువ్యతిరేకిస్తూఈ నెల 20న తలపెట్టిన మెడికల్ షాపుల బంద్ను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ నేలకొండపల్లి మండల కార్యదర్శి పిల్లలమర్రివెంకటేశ్వరరావుఆధ్వర్యంలో సోమవారం. నేలకొండపల్లి మండల తాసిల్దార్ రాంప్రసాద్. నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ లకు వినతి పత్రం అందజేశారు.అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆన్లైన్లో నకిలీ, ప్రమాదకర మందులు సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఆన్లైన్ సేవలకు ఫుల్స్టాప్ పెట్టాలని ఆయన కోరారు. ఫార్మసి రక్షణ కోసం ప్రజా ఆరోగ్య రక్షణ కోసం కెమిస్టను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. మందులు అనేవి సాధారణ వస్తువులు కావని. రోగికి భద్రతతో సంబంధం కలిగి ఉంటాయని ఆయన చెప్పారు. వ్యవస్థ సరైన






మందు సరైన రోగికి అందేలా చూడాలన్నారు. ప్రజా ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం ఉంటుందని. ఈ ఫార్మసీల అక్రమ కార్యకలాపాలు నిలిపివేయాలని. పెద్ద కంపెనీల అన్యాయ ధరల విధానం నిలిపివేయాలని వెంకటేశ్వరరావుకోరారు. జి ఎస్ ఆర్ 220 (ఈ) (26-03- 2020) నోటిఫికేషన్ ని వెంటనేఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మెడికల్ షాపుల యజమానులు పసుపులేటి ఉపేందర్. సాయిబాబా. ఫరీద్ బాబా. సురేష్. రాంప్రసాద్. ఓరుగంటి నారాయణ. శేఖర్.గోపి. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలను తీర్చడమే ప్రధాన లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**

**వార్డు కౌన్సిలర్ సారెడ్డిగారి పద్మ ఆధ్వర్యంలో నూతన బోరుబావి ఏర్పాటు**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, మే 18.**

?ప్రజల తాగునీటి సమస్యలను శాశ్వతంగా తీర్చడమే తమ ప్రధాన లక్ష్యమని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వార్డు కౌన్సిలర్ సారెడ్డిగారి పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న నూతన బోరుబావి పనులను ఆయన ప్రారంభించారు. ?ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా నూతన బోరుబావులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం శ్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**బొంతపల్లిలో నూతన బోరుబావి**

మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామ తాగునీటి సమస్యలను తీర్చడానికి స్థానిక వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో నూతన బోరుబావి తవ్వకం పనులను మొదలుపెట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు విజయలక్ష్మి, రాజశేఖర్ , రమేష్, కిషన్, చక్రపాణి , కుమార్ గౌడ్, జైపాల్ రెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి , శేఖర్ రెడ్డి , మహేష్ , వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, మే 18.**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా “విద్య విజయోత్సవం” వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.విద్యా, క్రీడా రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు చెక్కు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అతిథులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సంగారెడ్డి జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులు :కుమ్మరి మౌనిక -- జడ్పిహెచ్ఎస్ మల్కాపూర్, కొండాపూర్ -- పదో తరగతిలో ద్వితీయ ర్యాంక్ (592/600)నంపల్లి ధనలక్ష్మి -- జడ్పిహెచ్ఎస్ మల్కాపూర్, కొండాపూర్ -- పదో తరగతిలో తృతీయ ర్యాంక్ (588/600)పెద్దపట్నం ధరణి -- జడ్పిహెచ్ఎస్ యెద్దుమైలారం, కంది -- పదో తరగతిలో తృతీయ ర్యాంక్ (588/600) ఎ. గాయత్రి -- గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ -- ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000)ఎం. అరవింద -- గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ -- ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000)బి. నిఖిత -- గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ -- ఇంటర్మీడియట్‌లో ద్వితీయ ర్యాంక్ (991/1000)కె. రుత్విక రెడ్డి -- జడ్పిహెచ్ఎస్ బీరంగూడ, అమీన్‌పూర్ -- జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారిణిఎం. స్మితక -- జడ్పిహెచ్ఎస్ కానుకుంట, ఆర్‌సీ పురం -- వుషు క్రీడలో ముఖ్యమంత్రి కప్–2025 విజేతవి. ప్రియాంక -- కస్తూర్బా బాలికల విద్యాలయం, పుల్కల్ - - జాతీయ స్థాయి ఆత్యా పాత్యా క్రీడాకారిణికమ్మరి పూజ -- కస్తూర్బా బాలికల విద్యాలయం, కొండాపూర్ -- ఇంటర్మీడియట్(ఎం పి హెచ్ డబ్ల్య లో ఫస్ట్ ర్యాంక్ (965/1000)లక్ష్మి పద్మావతి -- తెలంగాణ మోడల్ పాఠశాల, వెలిమల -- ఇంటర్మీడియట్ ఎం ఈ సి విభాగంలో ప్రథమ స్థానం (912/1000)అలాగే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రత్యేకంగా అతిథుల చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, అదనపు సంచాలకులు శంకర్,సమగ్ర శిక్ష సమన్వయకర్తలు, మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యా సమన్వయ మండలి కార్యదర్శి లింబాజీ, బాలయ్య, తాజుద్దీన్, భీమగౌండ, వెంకటస్వామి, సిద్ధారెడ్డి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భౌతిక శాస్త్రంలో రవి వర్మకు పీహెచ్.డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 18 :**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఐ.ఎస్. రవి వర్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ‘నానోకాంపోజిట్ పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్లలో సోడియం అయాన్ ప్రసరణ యంత్రాంగం యొక్క అధ్యయనం’ చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రమేష్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రవి వర్మ పరిశోధన తదుపరి తరం శక్తి నిల్వ వినియోగం కోసం అధునాతన నానోకాంపోజిట్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ ఫిల్మ్ ల అభివృద్ధిపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనంలో చీవూఖీ6 లవణం, ఇథలీన్ కార్బోనేట్ ప్లాస్టిసైజర్, ాఆశ్రీ2ూ3, నానోఫిల్లర్ ను చేర్చిన పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్ వ్యవస్థను సంశ్లేషణ చేయడం ద్వారా గది ఉష్ణోగ్రత వద్ద మెరుగైన అయానిక వాహకతను సాధించారన్నారు. ఈ పరిశోధనలో, ఎఫ్ టి ఐ ఆర్, డి ఎస్ సీ, ఎస్ ఈ ఎం, ఎక్స్ ఆర్ డి, ఎలక్ట్రోకెమికల్ ఇంపిడెన్స్ స్పెక్ట్రోస్కోపీ వంటి అధునాతన లక్షణీకరణ పద్ధతులను ఉపయోగించి, అభివృద్ధి చేసిన ఫిల్మ్ ల యొక్క నిర్మాణాత్మక, విద్యుత్, విద్యుద్వాహక, విద్యుత్ రసాయన ధర్మాలను అన్వేషించినట్టు తెలిపారు. సురక్షితమైన, అధిక పనితీరు గల సాలిడ్-స్టేట్ సోడియం-అయాన్ బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి నిల్వ వ్యవస్థలు, సూపర్ కెపాసిటర్లు, ఫ్యూయల్ సెల్స్, ఎలక్ట్రోక్రోమిక్ పరికరాలు, ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ లో ఈ పదార్థాన్ని ఉపయోగించడానికి బలమైన సామర్థ్యం ఉందని ఈ పరిశోధన ఫలితాలు నిరూపిస్తున్నాయని వివరించారు. భవిష్యత్ శక్తి సాంకేతికతల కోసం సమర్థవంతమైన, సుస్థిరమైన సాలిడ్-స్టేట్ ఎలక్ట్రోకెమికల్ పరికరాల అభివృద్ధికి ఈ అధ్యయనం గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు. డాక్టర్ రవి వర్మ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పర్యాటక కేంద్రంగా ముత్తంగి ఎంక చెరువు

**రూ 7.60 కోట్లతో చెరువు సుందరీకరణ..**

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి - అతి త్వరలో ప్రారంభోత్సవం**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 18 :**

ముత్తంగి డివిజన్ పరిధిలోని ఎంక చెరువును రూ.7.60 కోట్లతో సుందరీకరణ చేస్తున్నామని.. అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం హెచ్ఎండిఏ అధికారులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. స్వయంగా చెరువు కట్టపై ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో గల ఎంక చెరువును పర్యటకంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో హెచ్ఎండిఏ ద్వారా రూ.7.60 కోట్లతో నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా కట్ట అభివృద్ధితోపాటు బతుకమ్మ ఘాట్, లైటింగ్, వాకింగ్ ట్రాక్, హైమాస్ట్ లైటింగ్, గార్డెనింగ్, తదితర పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మరో రెండు నెలల్ల పనులు పూర్తిచేసి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. ఇస్నాపూర్ ప్రజలు సైతం చెరువు కట్ట పైకి సులభంగా చేరుకునేందుకు కనెక్టింగ్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు తెలిపారు. ముత్తంగితోపాటు ఇస్నాపూర్, పాశమైలారం, చిట్కుల్, లకడారం గ్రామాల ప్రజలకు ఆహ్లాదకరమైన చెరువు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పటాన్ చెరులోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, దోషం చెరువులను సైతం పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఈ రామారావు, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, కుమార్ గౌడ్, ప్రభాకర్, కిట్టు, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అబేద్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఈఏపీసెట్‌లో రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ సాధించిన చిల్కానగర్ విద్యార్థిని ఎం. రుషి

**- విద్యార్థిని రుషిని సత్కరించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత -- అభినందనలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**

**ఉప్పల్, మే 18 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ఈఏపీసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్ సాధించిన చిల్కానగర్‌కు చెందిన విద్యార్థిని ఎం. రుషిని మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ఘనంగా సత్కరించారు. చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తన నివాసానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రుషిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బన్నాల గీత మాట్లాడుతూ తన డివిజన్ పరిధిలో నివసిస్తున్న కొండల్ రెడ్డి శ్రీలత దంపతుల కుమార్తె రుషి రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ సాధించడం చిల్కానగర్‌కు గర్వకారణమని అన్నారు. ఈ విజయం తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా ప్రాంతానికి కూడా మంచి పేరు తీసుకొచ్చిందని తెలిపారు.విద్యార్థిని ఎం. రుషి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, మాస శేఖర్, అశోక్ చారి, యాదగిరి, పోచయ్య, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, ఓం ప్రకాష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రింగ్ కార్మికుల రేట్లు పెంచాలి

**మర్కుక్ మండల కేంద్రంలో దీక్ష, వంటావార్పుకు నిర్ణయం**

**కాంట్రాక్టర్లు, ఇంటి యజమానులు సహకరించాలని యూనియన్ విజ్ఞప్తి**



**మర్కూక్ మే 18(మీడియా టు డే )**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల సెంట్రింగ్ యూనియన్ సభ్యులు సోమవారం రోజు మండల కేంద్రంలోని సెంట్రింగ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ప్రస్తుతం ఐరన్ ధరలు విపరీతంగా పెరగడంతో సెంట్రింగ్ పనులు చేయడం కార్మికులకు భారంగా మారిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సెంట్రింగ్ కార్మికుల రేట్లు కూడా పెంచాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మండల కేంద్రంలో ఒకరోజు దీక్షతో పాటు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పలు కాంట్రాక్టర్లు,ఇంటి యజమానులు తాపీ కార్మికులు సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు.ఈ సమావేశంలో బీఎన్ ఆర్ కే ఎస్ మర్కూక్ మండల అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నరసింహులు మాట్లాడుతూ కార్మికుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని రేట్లు పెంచడం అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు కొంతం కిషన్, సభ్యులు డి. బాబు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన నాగబండ్ల దీపక్ చౌదరి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడ బిడ్డలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు ఇవ్వాలనే సంకల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం ను 1 టౌన్ ప్రాంతం లోని 22 వ డివిజన్ లో డి సి సి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగబండ్ల దీపక్ చౌదరి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డ సంతోషంగా ఉండాలని వారు సంతోషంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుందని తద్వారా రాష్ట్రం కూడా సుభిక్షంగా ఉంటుందని ఆడబిడ్డల పక్షపాతి గా ఉన్న ఈ ప్రజా ప్రభుత్వం లో అన్ని పథకాలు మహిళ ల కే కేటాయించడం జరిగిందని, ఎన్నడూ లేని విధంగా మంచి నాణ్యమైన చీరలు ఆడ బిడ్డలకు అందచేయడం సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా అక్కడి స్థానికులు తెలియపర్చిన విద్యుత్ లైన్ల సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించ వలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్,డి సి సి ఖమ్మం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాద్, పాలకుర్తి నాగేశ్వరరావు,కార్యదర్శి కోనేటి నారాయణ 22 వ డివిజన్ కాంగ్రెసు నాయకులు. కొలికపొంగు రమేష్, వాలూరి ఝాన్సీ,ఆర్ కె.కాటబత్తిని జంగిలీ ప్రసాద్, రజనీ,రహీమా ఆర్పి.రేష్మ ,తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్ల పరిశీలన

**రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే18:**

జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం లో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పుష్కరాల సమయంలో భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వాతావరణాన్ని కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రముఖ కళాకారులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు భక్తులను ఆకట్టుకునే విధంగా సంగీత, నృత్య, జానపదాలు వంటి కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలు సమయపాలనతో, క్రమబద్ధంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, వేదికలు, సౌండ్, లైటింగ్ తదితర ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలనిసూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ పరిశీలనలో తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యాలయ పరిపాలన అధికారి విజయ్, భూపాలపల్లి టీఎస్సెస్ కళాకారుడు మైసా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ప్రజా వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ,పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూర్ మండలం మర్లపాడు గ్రామంలోని స్టేట్ పంచాయత్ రాజ్ చాంబెర్ ఫార్మర్ డైరెక్టర్ భీం రెడ్డి పుల్లా రెడ్డి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఎం. అంజయ్య ఇంటి వరకు సి సి డ్రెయిన్ నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయత్ రాజ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం రాజ్యతండా కు చెందిన టి.సునీత, బి.కృష్ణ, సత్యనాగేంద్ర ముగ్గురు కలిపి గుండ్రాతిమడుగు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 46/ఊ/2/1/2 లో కొంత భూమి ఉందని, వీటి మార్కెట్ విలువ అధికంగా ఉందని దీనినీ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీమ్ టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నప్పుడు టర్మినేషన్ పద్ధతిలో విధుల నుండి తొలగించారని తిరిగి తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంఅండ్ హెచ్ఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితిల్లో ప్రజలను అప్రమత్తత చేయాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధు మోహన్ - వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహణ**

**ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 18)**
వరదలు, ఇతర విపత్కర సమయాల్లో ప్రజలను ముందస్తుగా అప్రమత్తత చేయడం ద్వారా ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా చూడవచ్చని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధు మోహన్ అన్నారు. సోమవారం అలంపూర్ లో తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో, కేంద్ర పర్యా వరణ విపత్తు సంస్థ మరియు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో వరదలు పారిశ్రామిక ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నమూనా ప్రథమ చికిత్స కేంద్రం,అత్యవసర సహాయక కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కట్టలపేట ప్రాంతంలో గాయపడిన బాధితులను అంబులెన్స్‌ల ద్వారా ప్రథమ చికిత్స కేంద్రాలకు ఎలా తరలించాలో ప్రదర్శించారు.అనంతరం తుంగభద్ర ఘాట్ వద్ద నిర్వహించిన వరద మాక్ డ్రిల్‌లో ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక,పోలీస్, వైద్య శాఖల సిబ్బంది బోట్ల సహాయంతో వరదలో చిక్కుకున్న వారిని రక్షించే విధానాన్ని ప్రయోగ పూర్వకంగా ప్రదర్శించారు. రెస్క్యూ చర్యలు చేపట్టి, బాధితులకు వైద్య పరీక్షల అనంతరం ఆసుపత్రులకు తరలించడంను ప్రయోగ పూర్వకంగా వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సమీపంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటు చేసిన రిలీఫ్ సెంటర్‌కు తరలించి ఆశ్రయం కల్పించడం, అక్కడ బాధితులకు ఆహారం, త్రాగునీరు, వైద్య సేవలు మరియు అవసరమైన ఇతర సౌకర్యాలను అందించడాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో భారీ వరదలు వస్తే వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని, ముంపు ప్రాంతాల ప్రజలను కాపాడడం, సురక్షిత ప్రాంతాలకు తరలించి పక్కాగా సహాయక చర్యలు చేపట్టేందుకు మాక్ ఎక్సర్ సైజ్ దోహద పడు తుందన్నారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య, మత్స్య, మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో ఎలా పనిచేయాలో ప్రాక్టికల్‌గా ప్రదర్శించామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగం ప్రజలకు అండగా నిలుస్తుందని, సహాయక చర్యలు వేగవంతంగా చేపడుతుందన్నారు. ప్రజలు ఎలాంటి విపత్తు పరిస్థితుల్లోనూ భయాందోళనలకు గురికాకుండా అధికారుల సూచనలు పాటించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మున్సిపల్ చైర్మన్ జయరాములు, జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, తహసీల్దార్ ప్రభాకర్, వైద్య, పోలీస్, బెటాలియన్ మున్సిపల్, విద్యుత్, రెస్క్యూ బృందాలు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**67 ద్విచక్ర వాహనాలు, 16 ఆటోలు, 2 ట్రాక్టర్లు స్వాధీనం**

**98 దేశిదారూ, 12 లిక్కర్ బాటిల్ స్వాధీనం, ముగ్గురిపై కేసులు నమోదు**

**అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 18**
ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని వడ్డెర కాలనీ లో సోమవారం ఉదయం ఐదు గంటల నుండి 8 గంటల వరకు 100 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 67 ద్విచక్ర వాహనాలు, 16 ఆటో లను, రెండు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పి తెలిపారు. అదేవిధంగా తనిఖీలలో 98 దేశీ దారు, 12 లిక్కర్, బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ముగ్గురుపై కేసులు నమోదు చేయడం జరిగిందాని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, దొంగతనాలు, దోపిడీలు చేయకుండా సత్ప్రవర్తనతో మెదలాలను తెలిపారు. ఇదివరకే కేసులలో నమోదైన వారిపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని, ఇంతకీ మారని పక్షంలో చివరగా పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దొంగతనాలు చేసే వారి, నేరాలు చేసే వారి సమాచారం పోలీసులకు అందజేయాలని కాలనీకి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు చిన్నప్పటినుండి చదువుపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా పర్యవేక్షించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ముఖ్యంగా ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సక్రమంగా వాహనాలను నడుపుతూ ఉండాలని తెలిపారు. వాహనాలను వితౌట్ నంబర్ ప్లేట్ నడపడం, లైసెన్సు లేకుండా నడపడం చట్టరీత్య నేరంగా పరిగణించబడుతుందని అలాంటి చేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్, కె ఫణిదర్, కె స్వామి, బిడి ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు డి వెంకటి,టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐలు రాధిక, విష్ణువర్ధన్, ఎస్సైలు దేవేందర్, విష్ణు ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత, ఆరోగ్యం,ఓర్పు, సహనం పెంపు

**18 నుండి 23 వరకు ఘనంగా యువజన క్రీడా మరియు పర్యాటక వారోత్సవాలు**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా( మీడియాటుడే) మే 18**
99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... యువజన, క్రీడల మరియు పర్యాటక వారోత్సవాల సందర్భంగా.. జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో మెదక్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ స్టేడియం వరకు నిర్వహించిన 5కే రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, ,జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభించారు ధ్యాన్చంద్ చౌరస్తా వరకు సాగిన ఈ రన్ అనంతరం... నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడానికి, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థానిక పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించడానికి క్రీడా మరియు పర్యాటక వారోత్సవాలను జిల్లా మండల స్థాయిలలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మెదక్ జిల్లాలో చూడ చక్కని పర్యాటక ప్రాంతాలకు నెలవుగా. టూరిజం స్పాట్ గా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల సహకారంతో జిల్లా పాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ముఖ్యంగా యువత దైనందిక జీవితంలో మానసిక, శారీరక, ఆరోగ్యానికి, పరిరక్షణకై అందరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ...ప్రతీ రోజూ వాకింగ్, రన్నింగ్ ప్రక్రియ..మన శారీరక ఓర్పును, మానసిక దృఢత్వాన్ని పరీక్షించే ఒక గొప్ప క్రీడాంశమని తెలిపారు స్ట్రాటజీ, వేగం, ఎనర్జీని ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు మనకు చాలా ఉపయోగమని...అలాగే మనలో క్రమశిక్షణ, ఓర్పును పెంపొందుతాయాన్నారు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాకుండా...మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ భారతదేశ శక్తివంతమైన దేశంగా ఉన్నదని విస్తీర్ణంలో ఖనిజ సంపద, అడవి సంపద తో పోలిస్తే వీటికి భిన్నంగా ప్రపంచంలో భారత దేశంలో యువశక్తి అత్యధికంగా కలదని యువత అధిక సంఖ్యలో ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు మెదక్ పట్టణంలో ఏ ర్యాలీ చేపట్టిన యువశక్తిని చాటాలన్నారు.ప్రతిరోజు యువత వ్యాయామాన్ని అలవర్చుకుని శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకుంటూ పెద్దలను గౌరవిస్తూనేటి యువతే రేపటి భారీ భారత పౌరులు అనే నినాదంతో సమాజంలో ఉన్నత స్థానాలలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ ఇంత ఘనంగా 5ని రన్ కార్యక్రమం నిర్వహించినందుకు యువజన క్రీడల నిర్వహణ శాఖ యంత్రాంగాన్ని అభినందించారు. యువత జట్టుగా క్రీడలలో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందడంతో పాటు ఈర్ష్యా దేశాలను పక్కనపెట్టి క్రమశిక్షణ గల జీవనశైలి వారికి అలవరుతుందని క్రీడాకారులకు నెలవు అనే నినాదంతో క్రీడాకారులకు క్రీడలలో తర్ఫీదునిస్తూ మండల జిల్లా రాష్ట్రస్థాయిలలో మెదక్ జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారంటే దానికి నిదర్శనం వ్యాయామ ఉపాధ్యాయులేనని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మధు సూదన్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, చంద్రమోహన్, వినోద్, మనోహర్, దేవేందర్ రెడ్డి. యన్.సి.సి. క్యాడెట్స్, క్రీడాకారులు యువకులు సుమారు 300 లకు పైగా పాల్గొన్నారు..

# బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలి

**అరెస్టు కాదు ఫోక్సో కేసు నమోదు చేయాలి మైనర్ బాలికను వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పి.ఆర్ దేవి**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఖానాపురం ఆఫీసులో తెలంగాణ వీరనారి మహిళా సంఘం ( రిజిస్ట్రేషన్ నెం : 234) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఖమ్మం జిల్లా సమావేశం సిహెచ్ సత్యవతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి , సఖి అడ్మిన్ అరుణ పాల్గొని మహిళ స్టడీ సర్కిల్ 50 వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ బండి భగీరథ్ కేసును పోలీస్ అధికారులు నీరుగార్చే ప్రయత్నం చేయకుండా నిష్పాక్షిక విచారణ జరిపించి బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు . మైనర్ బాలికల పై మరియు వృద్ధులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని అరికట్టే ప్రయత్నం ప్రభుత్వాలు చేయాలని కొత్త చట్టాల ద్వారా కఠినమైన శిక్షలు విధించి ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా చూడాలన్నారు . ఆడపిల్లల చదువు , ప్రయాణాలపై ఆంక్షలు విధించే తాలిబన్ల కొత్త చట్టంను కూడా రద్దు చేయాలని ఇలాంటి విధానాల వల్ల బాల్య వివాహాలు మరింత పెరిగే అవకాశాలున్నాయన్నారు . సఖి అడ్మిన్ అరుణ మాట్లాడుతూ మహిళలపై దాడులు కుటుంబ కలహాలు మైనర్ బాలికల మీద అత్యాచారాలు వీటన్నిటిమీద సఖి సెంటర్ అండగా ఉంటుందని బాధితులకు ఆశ్రయమిస్తుందని వారికి అండగా ఉండి కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబాలను ఏకం చేసి పంపిస్తామని అలాగే సఖి సెంటర్ లో ఉన్నటువంటి చట్టాలను తెలుసుకొని ప్రజలకు మంచి వారధి లాగా సఖి పనిచేస్తుందని అన్నారు . మహిళా స్టడీ సర్కిల్ నిర్వహించినందుకు ఇంత మంచి కార్యక్రమానికి తమను ఆహ్వానించినందుకు తెలంగాణ వీరనారి మహిళా సంఘం కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకులు, భూక్య మణి, కటక వెంకటలక్ష్మి ,తిప్పర్తిరమ్య ,ఇనప నూరి నాగలక్ష్మి, మండల భవాని,ధనాలకోట లత,వి దుర్గాభవాని, కోటేశ్వరి ,స్రవంతి, దాసరి మనీ ,సంధ్యారాణి, కిరణ్మయి ,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# మే 18 నుంచి 23 వరకు పర్యాటక వారోత్సవాలు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**పర్యాటక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోనీ తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్యాటక వారోత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మే 20 న ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నట్లు, మే 21 న జిల్లాలోని పర్యాటక ప్రదేశాల పై యూట్యూబ్ వీడియో ప్రెజెంటేషన్ చేసిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టూరిజం సర్టిఫికెట్ ప్రధానం చేయబడు తుందని, మే 22 న నేలకొండపల్లి బుద్ధ స్థూపం వద్ద స్వచ్ఛత/పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, టూరిజం ఉద్యోగి చంద్రశేఖర్ ఆజాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థినిని సన్మానించిన ఎస్పీ



**సంగారెడ్డి** : ఇంటర్మీడియట్ పరీక్షల్లో 99.31 శాతం మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థిని సాహిత్య ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ఆదివారం నాడు పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి విద్యా ప్రగతికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన "స్పార్క్-(సపోర్టింగ్ పొటెన్షియల్ అకడమిక్ రైజ్ ఫర్ ఖాకీ కిడ్స్)" కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన భాగ్యలక్ష్మి శామ్ కుమార్ గౌడ్ దంపతుల కుమార్తె సాహిత్య ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే పట్టుదలతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిబ కనబర్చిన పోలీసుల పిల్లలను జిల్లా ఎస్పీ అభినంచడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# పిప్పి గ్రామంలో మన ఊరు మన భద్రత మన బాధ్యత




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 18 :**
పిప్పి గ్రామంలో మన ఊరు మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ గ్రామంలో ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. అనంతరం ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ఏ సమస్య వచ్చిన ప్రతి ఒక్కరు స్పందించి పోలీసుల దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు బానిస కావద్దని తెలియజేశారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలు విడిసి సభ్యులు గ్రామ సర్పంచ్ కిరణ్, వార్డు మెంబర్లు ఐకెపి మహిళా సంఘాలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఫిర్యాదును చట్ట ప్రకారం పరిశీలిస్తాం

**ప్రజావాణిలో వినతులు స్వీకరించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 18**
జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారునితో స్వయంగా మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో ఫోన్‌లో మాట్లాడి వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతు న్నాయని, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు.

# ఉట్నూర్ రాజుల కోటను సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్

**రాజుల కోట గిరిజన ప్రాంత చరిత్రకు ప్రతీకగా నిలుస్తోందని అశభావం**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 18**
సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి శ్రీ మంద మకరంద్ సోమవారం ఉదయం ఉట్నూర్ కేంద్రంలోని చారిత్రాత్మక రాజుల కోటను సందర్శించారు. ఈ సందర్భంగా కోట యొక్క చారిత్రక ప్రాముఖ్యత, గిరిజన సంస్కృతి వారసత్వం, నిర్మాణ వైశిష్ట్యాలను స్థానిక ప్రజలు మరియు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాజుల కోట గిరిజన ప్రాంత చరిత్రకు ప్రతీకగా నిలుస్తోందని, ఈ కోటకు ప్రత్యేకమైన చారిత్రక గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. కోట చరిత్ర, వైభవం, గిరిజన సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా అందమైన సుందరీకరణ పనులు చేపడతామని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని వెల్లడించారు.అదేవిధంగా కోట పరిసర ప్రాంతాలను శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు, సందర్శకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనుల చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ఈ సందర్శనలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండగ నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు

**నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 18**

బక్రీద్ పండగ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు . సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్లో నిర్వహించిన బక్రీద్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత, వ్యర్థాల తొలగింపు, నీటి సరఫరా, వీధి దీపాలు మరియు శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దాదాపు 16 చోట్ల త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఆసకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే కమిషనర్ లేదా తన దృష్టికి

# చైర్మన్ సరిత తిరుపతయ్యకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 18)**

తెలంగాణ రాష్ట్ర నూతన శాఖ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా గద్వాల జిల్లాకు విచ్చేసిన మా ప్రియ నాయకురాలు మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్. శ్రీమతి సరిత తిరుపతయ్య కి యువజన కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సరిత తిరుపతి ఏం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలో తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టారు వారి నమ్మకాన్ని అమ్ము చేయకుండా అందరిని సమన్వయపరచుకొని ప్రజలకు అందుబాటులో ఉండి అర్హత గల వారందరికీ న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరిస్తానని అన్నారు ఈ పదవి చెప్పడం పట్ల తనపై బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేశారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విజయానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆర్. తిరుమలేష్ ఇమ్మానియేల్ శ్రీనివాస్ గౌడ్ పెద్దొడ్డి రామకృష్ణ సర్పంచ్, డిటిడిసి నరస

# సాంస్కృతిక నృత్య ప్రదర్శనలులో జయ రెడ్డి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 18 :**



ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుమార్తె సుచరిత రెడ్డి, కుమార్తె జయ రెడ్డి, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా అమెరికాలోని హౌస్టన్ టెక్సాస్ వేదికగా నిర్వహించిన భారతదేశ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలలో పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి కుమార్తె తొమ్మిది సంవత్సరాల జయరెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించి. చక్కటి ప్రతిభ కనబరిచి నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ విషయం తెలియజేస్తూ తల్లి పైడి సుచరిత రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# గిరిజన దర్బార్‌లో అర్జీల స్వీకరణ

**ఆన్‌లైన్ నమోదు ద్వారా పారదర్శక పరిష్కారం ఐటిడీఏ పీఓ రాహుల్**

**భద్రాచలం,మే 18,(మీడియా టుడే):**



ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం గిరిజనులు సమర్పిస్తున్న అర్జీలను వేగంగా పరిష్కరించి అర్హులైన వారికి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటిడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడిఎంహెచ్వో సైదులతో కలిసి గిరిజనుల నుంచి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు.ఏజెన్సీ ప్రాంతంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన గిరిజనులు వ్యక్తిగత, సామూహిక సమస్యలను పీఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, గిరిజనుల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం కీలకమని అన్నారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.పోడు భూములు, పోడు పట్టాలలో పేర్ల మార్పు, విద్యుత్ సౌకర్యాలు, ఇందిరా గిరిజన వికాసం కింద బోర్లు, వ్యక్తిగత రుణాలు, ఇసుక--మత్స్య సొసైటీలు, వైద్య సహాయం, ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం తదితర అంశాలపై గిరిజనులు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు.గిరిజన దర్బార్‌లో వచ్చిన అన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పీఓ రాహుల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్యా, ఎల్టిఆర్ డిటి మనిధర్, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, మేనేజర్ ఆదినారాయణ, ఇతర శాఖల సిబ్బంది నరేందర్, లింగా నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల ప్రారంభం వర్షాకాల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

**- మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన - ఎమ్మెల్యే జారె**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే18(మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామ పంచాయతీలో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలోని పలు వీధుల్లో నిర్మించిన సీసీ రోడ్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాకాలంలో మట్టి రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారంగా ఈ పనులు చేపట్టినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందించడమే సమగ్ర అభివృద్ధికి పునాది అని అన్నారు.సీసీ రోడ్ల నిర్మాణం పూర్తవడంతో రాకపోకలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఉపశమనం కలుగుతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోడెం ఆదిలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, వార్డు సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి నిండు ప్రాణాన్ని కాపాడండి

**అన్ని దానాల కన్నా - గొప్ప దానం రక్తదానం - ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి**

**లిజోగులాంబ గద్వాల జిల్లా ఎన్టీఆర్ సేవ సమితి, ఆధ్వర్యంలోలినటుడు నందమూరి తారక రామారావ**

**(జూనియర్ ఎన్టీఆర్)లి43వ పుట్టినరోజు సందర్భంగా - రక్తదాన శిబిరం జిల్లాలో నిర్వహించరు**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి. ( మే 18)**

గద్వాల జిల్లా కేంద్రంలో స్థానిక అనంత ఫంక్షన్ హాల్ లో నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్స్ సుభాన్ హాజరయ్యారు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన బ్లడ్ క్యాంప్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించరూ రక్తదానం చేసిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు యువతకు ఎమ్మెల్యే తనయుడు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు ఈ రక్తదాన శిబిరంలో 120 మందికి రక్తదాన చేశారుఎమ్మెల్యే తనయుడుకి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిరు ముదిరాజ్, సభ్యులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూజూనియర్ ఎన్టీఆర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ప్రస్తుతం సమాజంలో రోజు ఏదో ప్రమాదం, రోడ్డు యాక్సిడెంట్ జరుగుతుంది. వారికి అత్యవసరంగా రక్తం అవసరం పడుతుంది. అదేవిధంగా మహిళలకు కూడా అనేక రకాల రోగాలు రావడం జరుగుతుంది మహిళలకు గర్భిణీ స్త్రీలకు రక్తం అవసరం ఏర్పడుతుంది. కాబట్టి రక్తదానం శిబిరం ను ఏర్పాటు చేసి రక్తదానం వంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు అభిమాన హీరో ల జన్మదిన సందర్భంగా అభిమానులు వృధా ఖర్చులు చేయకుండా పేద ప్రజలకు ఉపయోగపడే ఇటు వంటి రక్తదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు సినిమా హీరోల ఫ్యాన్స్ కేవలం సినిమాలకు సంబంధించిన విషయాలే కాకుండా ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది ఇదే విధంగా భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలనీ సూచించారు ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేయాలి అని తెలిపారు.జూనియర్ ఎన్టీఆర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అభినందనలు తెలిపారు.జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా అభిమాన హీరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా జిల్లాలో అనేకమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారుఅదేవిధంగా ఈ సంవత్సరం జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనారు 118 యూనిట్ల రక్తం సేకరించడమైనది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారుభవిష్యత్తులో పేద ప్రజలకు ఉపయోగకరమైన వంటి మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించే విధంగా మా వంతు కృషి చేస్తామని అన్నారు ఆ దేవుని ఆశీస్సులతో జూనియర్ ఎన్టీఆర్ భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు కురుమన్న, ధర్మ నాయుడు, జంబు వెంకటేష్, వీరేష్, జిల్లా అధ్యక్షుడు చిరు ముదిరాజ్, జూనియర్ ఎన్టీఆర్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

**సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలి.- అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి.**

**బ్యాంకర్లు రుణ లక్ష్యాలను చేరుకోవాలి - దిశ సమావేశంలో ఎంపీ మల్లు రవి.**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ( మే 18 )**

సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరేలా జిల్లా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి అన్నారు.జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశాన్ని సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎంపీ మల్లురవి వివిధ శాఖల అధికారులు ఇచ్చిన గణాంకాల నివేదిక ప్రకారం వారి పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే ప్రయోజనం ఉండదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలని, అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఆయా బ్యాంకులకు నిర్దేశించిన వ్యవసాయ, అనుబంధ రంగాలు, ఇతర రుణ లక్ష్యాలను వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. పీఎం సురక్ష బీమా యోజన, పీఎం ఈజీపి, తదితర పథకాలకు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వివిధ సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న సీట్లను అర్హులైన విద్యార్థులతో భర్తీ చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నిర్దేశించిన లక్ష్యం మేరకు నాటిన మొక్కల్లో ఎన్ని మొక్కలు బతికాయో నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నందున గద్వాల బ్రాండ్ ను కాపాడేందుకు మార్కెటింగ్ అవకాశాలను పెంచాలన్నారు. వివిధ క్లస్టర్ల ద్వారా చేనేత కార్మికులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఆయా శాఖల్లో అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సద్వినియోగం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ పిలుపునిచ్చారు. సమావేశానికి గైర్హాజరైన పలువురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, గద్వాల, వడ్డేపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్స్ జయలక్ష్మి, మంజుల, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, దిశ కమిటీ సభ్యులు రాజు, గిరిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని మరింత పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రజలకు మరింత చేరువలో డివిజన్ కార్యాలయాల్లో ప్రజావాణి**

**రాష్ట్రస్థాయి ప్రజావాణి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రాకేష్ రెడ్డి**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 18**

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్నీ సందర్శించారు.అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో ప్రజావాణి బలోపేతంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమానికి మరిన్ని కౌంటర్లు పెంచాలని, ప్రజావాణి లో కొన్ని చిన్న చిన్న మార్పులు చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయాలన్నారు . ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిష్కారం లో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ప్రజావాణి అధికారి శృతి నాయక్ , అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్ డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్, ఎం డెవిడ్**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే18( మీడియా టుడే )**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం డెవిడ్ అన్నారు . సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ,అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమములో వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు గత ప్రజావాణిలో అందిన దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దరఖాస్తు దారుల నుండి అర్జీలు స్వీకరించారు ఆసిఫాబాద్ మండలంలోని రాహపల్లి గ్రామానికి చెందిన పిడుగు మొండయ్య తనకు సెంట్రింగ్ మేస్త్రి పనుల పరికరాల కొనుగోళ్ళు కొరకు పి ఎం జి పి రుణము ఇప్పించుట గురించి. రెబ్బెన మండలంలో ని గోలేటి కి చెందిన గుగులోత్ స్వప్న గోలేటి శివారులో ఉన్న సాగు భూమికి నీటి సౌకర్యం కల్పించడం కొరకు మోటారు పంపు మంజూరి దరఖాస్తు. కౌటాల మండల కేంద్రానికి చెందిన ఎలుములె జ్ఞానేశ్వర్ మొగడ్ ధగడ్ క్రాస్ రోడ్డ్ వద్ద డ్రైనేజి నిర్మించుట గురించి దరఖాస్తు లింగాపూర్ మండలంలోని మొతిపటార్ గ్రామానికి చెందిన జాదవ్ లలిత ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేదుకు అటవీ శాఖ అనుమతులు ఇప్పించుట గురించి దరఖాస్తు .రెబ్బెన మండలం నవేగం గ్రామనికి చెందిన కమటి శంకర్ తనకు దివ్యంగా పించన్ ఇప్పించుట గురించి దరఖాస్తు, రెబ్బెన మండలం గోలేటి చెందిన కట్ల రజిత తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి దరఖాస్తు . జిల్లా కేంద్రానికి చెందిన ఎం డి జమిల్ హుస్సేన్ తనకు ఫ్రీడం ఫైటర్ సర్టిఫికేట్ మంజూరి గురించి దరఖాస్తు, జైనూర్ మండలం దబోలి గ్రామానికి చెందిన కొడప మిరభాయి తనకు రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరస్వతి అంత్య పుష్కరాల మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖఆలయఅర్చకబృందంఉన్నతాధికారులు**

**ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వేద ఆశీర్వచనంస్వామివారి తీర్థప్రసాదాలు అందజేత**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే18:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర త్రివేణీ సంగమ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం లో ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు అత్యంత వైభవంగా జరగనున్న "సరస్వతి అంత్యపుష్కరాల' 'మహోత్సవంలో పాల్గొనాల్సిందిగాముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు.దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ఆలయఅర్చకబృందం,ఉన్నతాధి కారులు ముఖ్యమం త్రినిమర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికనుఅందజేశారు.ఈసందర్భంగా అర్చకులు ముఖ్యమంత్రికి వేదా ఆశీర్వచనం,స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలోఎంపీలు వేం నరేందర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్,కమిషనర్ హనుమంతరావు,శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఈవోమహేష్ అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం, మే 19, 2026

## ఆలూర్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 18 :**



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆలూర్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ూ×=--2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్, ఏఈఆర్ఓ ఎం. రమేష్ తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు మండల వ్యాప్తంగా డోర్ టు డోర్ ఓటర్ వెరిఫికేషన్ సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రీ--ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా 2002 ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లతో పాటు వారి కుటుంబ సభ్యుల మ్యాపింగ్ కొనసాగుతోందన్నారు. ప్రతి ఓటరు తమ బీఎల్ఓను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి బీఎల్ఓలు వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారని, ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని తహసీల్దార్ రమేష్ కోరారు.

## టూరిజం క్లబ్ పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలనేపథ్యంలో.. .పర్యాటకశాఖ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా... సోమవారం కలెక్టరెట్ లోని ప్రధాన సమావేశ హల్ లో...99 రోజుల కార్యచరణ ప్రణాళికను, యువ టూరిజం క్లబ్స్ కార్యచరణ పైన రూపొందించిన పోస్టర్ ని లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా... మే 18 నుండి 23 వరకు పర్యాటక వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు ఈ వారోత్సవాల లో భాగంగా...తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వం, పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంగా కొనసాగుతాయన్నారు ఈ ఆరు రోజుల పాటు జిల్లా లోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద హెరిటేజ్ వాక్లు, స్వచ్ఛత కార్యక్రమాలు, సెమినార్లు, నిర్వహించనున్నారన్నారు పాఠశాలలో, కళాశాలలో పర్యాటక అవగాహన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విధంగా యువ టూరిజం క్లబ్స్ ఏర్పాటు,పర్యాటక అవగాహన సదస్సులు నిర్వహించి..విద్యార్థులను జూనియర్ టూరిజం అంబాసిడర్లుగా నామినేట్ చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ , అంబదాస్ రాజేశ్వర్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతో ఉద్యమకారులకు న్యాయం

**- కేకే కమిటీ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన తొలిమలి దశ**

**ఉద్యమకారులు -- డా. చీమ శ్రీనివాస్ రావు చిత్రపటానికి పాలాభిషేకం**



**ఉప్పల్, మే 18 (మీడియా టుడే ప్రతినిధి):**

ప్రభుత్వం తొలి మరియు మలి దశ ఉద్యమకారులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కేకే కన్వీనర్ కమిటీపై తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉస్మానియా క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, పోలీస్ కేసులను ఎదుర్కొంటూ పోరాడిన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దయానంద్, ఆర్.కె భూపాల్, రామోజీ నరసింహ చారి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, జగన్ యాదవ్, అనంతలక్ష్మి, శ్యామల, ప్రసన్న, ప్రకాష్ రెడ్డి, అంజన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలుగవద్దు

**లారీల అన్లోడింగ్ ప్రక్రియ వేగంగా జరగాలి**

**కొనుగోలు కేంద్రంలో తనిఖీ- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 18**

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరుగుద్దని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఉన్న నాగేంద్ర, మహాదేవ్ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం అన్లోడింగ్ ను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

# ఆరోగ్య చైతన్యానికి ప్రజలతో కలిసి పరుగెత్తిన ఎమ్మెల్యే జారె

**- ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా అశ్వారావుపేటలో 2ఖ రన్**

**- యువత క్రీడల్లో రాణించాలి -- ఎమ్మెల్యే పిలుపు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే18(మీడియా టుడే):**

ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన ఫిట్ ఆక్టివిటీ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని యువత, విద్యార్థులు, ప్రజలు, అధికారులతో కలిసి 2ఖ రన్లో పాల్గొన్నారు. పట్టణ ప్రధాన వీధుల మీదుగా సాగిన రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వయంగా యువతతో కలిసి పరుగెత్తి ఆరోగ్య చైతన్యంపై సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో అవసరం అన్నారు. యువత మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ నెల 23 వరకు ఐదు రోజుల పాటు ఫిట్ ఆక్టివిటీ కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి యువతకు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. వాలీబాల్ కోర్టులు, కబడ్డీ మైదానాలు, పరుగుపందెం ట్రాక్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రీడలు కేవలం ఆరోగ్యానికే కాదు... క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన యువత ఎంతోమంది ఉన్నారని, సరైన శిక్షణ కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల వైపు మక్కువ పెంచుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మండల అధ్యక్షుడు సున్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిల్కానగర్లో మంచినీటి పైప్లైన్ లీకేజీ సమస్యలు

**- జలమండలి అధికారుల నిర్లక్ష్యం**

**- 15 నెలలుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్**

**- లేనిపక్షంలో ధర్నా హెచ్చరిక - సంగీ స్వామి యాదవ్**



**ఉప్పల్, మే 18 (మీడియా టుడే ప్రతినిధి):**

చిల్కానగర్లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రాంతంతో పాటు అనేక చోట్ల మంచినీటి పైప్లైన్ లీకేజీ సమస్యలు తీవ్రంగా మారాయి. నీరు రోడ్లపై వృథాగా ప్రవహిస్తూ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. గత 15 నెలలుగా ఈ సమస్యను అనేకసార్లు ఉప్పల్ జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్య ఉన్న ప్రాంతాల లొకేషన్లు కూడా అధికారులకు పంపించినా పరిష్కారం జరగలేదని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ చిల్కానగర్ బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉప్పల్ జలమండలి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా చిల్కానగర్ బీజేపీ నాయకుడు, చిల్కానగర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి, మల్లికార్జున నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు సంగీ స్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు.

# యువత టూరిజం అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ అంకిత్ - యువ టూరిజం క్లబ్ పోస్టర్ ఆవిష్కరణ**

**టూరిజం వారోత్సవాలకు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే18(మీడియా టుడే):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 18 నుంచి 23 వరకు నిర్వహించనున్న టూరిజం వారోత్సవాల సందర్భంగా "యువ టూరిజం క్లబ్" పోస్టర్ను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, యువత ఈ రంగంపై అవగాహన పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టూరిజం శాఖ కార్యక్రమాలు యువతలో పర్యాటక ప్రదేశాలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. టూరిజం వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మే 19న పాల్వంచ కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద టూరిజం అవేర్నెస్ డ్రైవ్, మే 20న లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ రాక్ కేవ్స్ వద్ద హెరిటేజ్ వాక్, మే 21న యూట్యూబర్లతో సమావేశం, మే 22న స్వచ్ఛత కార్యక్రమం, మే 23న పాల్వంచ ఐడాక్లో బ్రాండ్ కిట్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ", "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ" కోర్సులను యువత వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కోర్సులు పర్యాటక, పురావస్తు, మ్యూజియం రంగాల్లో ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని తెలిపారు. కోర్సులకు సంబంధించిన వివరాల కోసం డాక్టర్ పి. నాగరాజును సంప్రదించాలని అధికారులు సూచించారు. సంప్రదించవలసిన నంబర్లు:9849905722, 9849905723ఈ-మెయిల్: archaeologydht@gmail.¿£+.

# వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**విపత్తుల నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతం**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా బ్యూరో మే18(మీడియా టుడే)**

ప్రజలు, అధికారులు వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని, విపత్తుల నిర్వహణపై అందరికీ అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో సంభవించే పరిణామాలపై ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం రాబోయే వర్షాకాలంలో వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ములుగు జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నమూనా కసరత్తును జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీస్, ఫైర్, సీఆర్పీఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాయి. ములుగు జిల్లాలో మొదటగా బండారుపల్లి గ్రామ శివారులోని రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తే వరద నీరు వివేకానంద కాలనీ లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి ప్రమాదకర స్థాయిలో చేరే అవకాశం ఉండటంతో, కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించే విధానం, సెర్చ్ అండ్ రెస్క్యూ చేసిన టీజీఎస్డీఆర్ఎఫ్, సీఆర్పీఎఫ్ ప్రత్యేక బృందాల మాక్ ఎక్సర్సైజ్ స్థానిక గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఫ్లాష్ అండ్ రెస్క్యూ ఎక్సర్సైజ్లో భాగంగా బండారుపల్లి రాళ్లవాగులో వరదల్లో మునిగిపోతున్న వారిని రెస్క్యూ చేసే విధానం, మృతదేహాల రికవరీ, వాగు ఒడ్డుకు చిక్కుకుపోయిన వారిని కాపాడే విధానాన్ని టీజీఎస్డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు సాహసోపేతంగా ప్రదర్శించాయి. బండారుపల్లి గ్రామంలోని జ్యోతిరావు పూలే కాలనీలో వరద ప్రవాహంలో గ్రామం పూర్తిగా మునిగిపోయి, స్థానికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇంటి పైకప్పులపై చిక్కుకున్న వారిని రోప్ ద్వారా తరలించిన విధానం, వారి ధైర్యసాహసాలు స్థానిక ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. కృష్ణ కాలనీ, పాల్సాబ్పల్లి గ్రామాల్లో రెస్క్యూ ఆపరేషన్ మాక్ ఎక్సర్సైజ్, బాధితులను పునరావాస కేంద్రాలకు, మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే విన్యాసాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు అనుకోకుండా సంభవించే ప్రమాదాలని పేర్కొన్నారు. అతివృష్టి, క్లౌడ్ బస్ట్ వంటి అనుకోని సంఘటనల వల్ల సంభవించే వరదల సమయంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదల సమయంలో చేపట్టవలసిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల సిబ్బందికి సంసిద్ధత లభిస్తుందని తెలిపారు. ములుగు జిల్లాలో గతంలో జరిగిన ఘటనలను ఆధారంగా చేసుకుని, భవిష్యత్తులో అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహించిన తీరు అభినందనీయంగా ఉందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. పూర్తి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమానికి చల్వాయి 5వ బెటాలియన్ డీఎస్పీ టీ.వి. ధర్మారావు, సీఆర్పీఎఫ్ కమాండెంట్ జాంగ్ షేర్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలభవన్లో అబ్బురపరిచిన ఇంద్రజాలం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 18 :**



సోమవారం వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా జిల్లా బాల్ భవన్ లో జాదూ యుగంధర్ రంగనాథ్ ఇంద్రజాల ప్రదర్శన చిన్నారులందరినీ మాయలోకంలో విహరింపజేసింది. చప్పట్లు, కేరింతలు, అరుపులతో బాల భవన్ కోలాహలంగా మారింది. పసుపు రంగు పక్షి ఈకతో వేదిక మీదకు వచ్చిన రంగనాథ్ క్షణంలో దాన్ని మ్యాజిక్ స్టిక్ గా మార్చారు. పాల గ్లాసులోని పాలను దూరం నుంచే తాగించి గరాటు సాయంతో చెవులో నుంచి నీళ్లలా తీశారు. ఆరు రంగుల దస్తీలను చూపించి వాటిని క్షణంలో ఆరు రంగుల పెద్ద పెద్ద ఫ్లవర్స్ గా మార్చారు. మూడు రంగులు ఉన్న ట్రయాంగిల్ ఫ్రేమ్ ను చూపించి అందులో నుంచి గొడుగుల వర్షాన్ని కురిపించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏది ఇచ్చినా తినకూడదు, తాగకూడదు అని చెప్తూ అలా తాగితే మత్తులోకి జారిపోయి పిల్లలు కిడ్నాప్ కు గురైపోతారు అని చక్కటి సందేశాత్మక ప్రదర్శనల్ని చేసి చూపారు. చిన్న మజా బాటిల్ ని ఒక కవర్లో ఉంచి అందరూ చూస్తుండగానే పెద్ద థమ్సప్ బాటిల్ గా మార్చేశారు. చిన్న కాగితాన్ని చూయించి రూపాయల వర్షం కురిపించారు. డాలర్స్ డ్రీమ్ పేరుతో ఖాళీ బాక్స్ లో వందల డాలర్స్ సృష్టించారు. అనేక అంశాలతో వందలాది పిల్లల్ని మాయాలోకాల్లోకి తీసుకువెళ్లారు. వివిధ దేశాల మెజీషియన్లు చేసే అంశాలని పిల్లలకు చూపి వివరించారు. అనంతరం బాల్ భవన్ సూపరింటెండెంట్ మల్లాది ఉమాబాల జాదూ యుగంధర్ రంగనాథ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు పర్యవేక్షకులు విఠల్ ప్రభాకర్, వెంకటలక్ష్మి, పుష్పలత, మాధవి, శ్వేత, రిచా, నవీన్, రామచందర్, గణేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తు చేసిన వారికి పరిష్కార చర్యలు




**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 18**

ప్రజావాణిలో చేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 101 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణిలో భూభారతి 52, ఇందిరమ్మ ఇల్లు ఎనిమిది పెన్షన్లు 9 ఇతర 32 దరఖాస్తుల స్వీకరించారు.ప్రజలు నుండి స్వీకరించిన సమస్యల దరఖాస్తులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా పర్యాటక రంగాన్ని ప్రపంచానికి చాటేలా 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్

**మే 21న ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రత్యేక సమావేశం**

**పోటీలో గెలిచిన వారికి ఆకర్షణీయమైన నగదు బహుమతులు**

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా బ్యూరో మే18(మీడియా టుడే)**

ములుగు జిల్లా పర్యాటక రంగాన్ని ప్రపంచానికి చాటేలా ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని, మే 21 తేదీ గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మీడియా ప్రతినిధులు, ఇన్‌ఫ్లుయెన్సర్ లతోప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని, పోటీలలో గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన నగదు బహుమతి అందించడం జరుగుతుందని సోమవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పర్యాటక శోభ, ప్రాముఖ్యత ప్రపంచానికి చాటి చెప్పేలా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా వినూత్నంగా ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇన్‌ఫ్లుయెన్సర్, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండలర్స్ పాల్గొనవచ్చు.ఆసక్తి కలిగిన వారు ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాల పై గల 4 కె వీడియో లను మే 21 నుండి 30 తేదీ శనివారం సాయంత్రం 5 గంటల లోపు ములుగు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం లో వారి సొంత పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించవచ్చు. ఆన్లైన్ ద్వారా 4కె వీడియోలు సమర్పించే వారు డి పి ఆర్ ఓ రఫిక్ 99483 92976 నెంబర్ కు లేదా ఎ పి ఆర్ ఓ వేణు 9494970535 నెంబర్ వాట్సాప్ కి పంపించగలరు.పోటీ నిబంధనలు గడువు.మే 21 నుండి మే 30 వరకు ఇన్‌ఫ్లుయెన్సర్లు ములుగు జిల్లా పర్యాటకం, సంస్కృతిపై రీల్స్ చేసి సమర్పించాల్సి ఉంటుంది.పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మొదటి మూడు స్థానాలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించడం జరుగుతుంది.మొదటి బహుమతి: ?21,000/-ద్వితీయ బహుమతి: ?15,000/-తృతీయ బహుమతి: ?10,000/-జూన్ 2వ తేదీన విజేతల వివరాలను అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.బహుమతులు రాని రీల్స్ అయినప్పటికీ, కంటెంట్ బాగుంటే వాటిని సదరు ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లతో సహా జిల్లా అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ లో కొలాబరేషన్ ద్వారా పబ్లిష్ చేయడం జరుగుతుంది.ఈ పోటీల నిర్వహించడం వల్లన ములుగు పర్యాటక ప్రాంతాలకు , క్రియేటర్లకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ములుగు జిల్లా, పరిసర ప్రాంతాలలోని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# క్రీడల ద్వారా క్రమశిక్షణ ఐక్యత పోటీ తత్వం పెంపొందుతాయి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి మీడియా టుడే మే 18:**

భూపాలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 5ఖరన్(భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి కృష్ణా కాలనీ అంబేద్కర్ గ్రౌండ్ వరకు) కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగాహాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని, ఆలోచనా శక్తినిఅభివృద్ధిచేస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత,పోటీతత్వం ఎంపొందుతాయని,యువత ప్రతి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వంక్రీడలకుప్రాధాన్యతనిస్తూయువత ప్రతిభను ప్రోత్సహిం చేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,ఆర్డీఓ హరికృష్ణ,జిల్లా క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్, డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్నాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భరత్ నగర్ లో చెత్త బుట్టల పంపిణీ చేసిన కౌన్సిలర్ గుంటుక లక్ష్మీ శ్రీనివాస్

**గజ్వేల్ మే 18 (మీడియా టుడే)**



ప్రజాపాలన పట్టణప్రగతి కార్యక్రమంలో బాగంగ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులా ,బారత్ నగర్ , గుమటం దగ్గర కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ చెత్తబుట్టల పంపిణి చేయడం జరిగింది. బ్లుకలర్ డబ్బలొ తడి చెత్త గ్రీన్ కలర్ డబ్బాలొ పొడి చెత్త వేయాలి .చెత్త ను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండ ఇ చెత్త డబ్బాల లో వేసి మున్సిపాలిటీ నుంచి వచ్చె చెత్త ను సేకరించె వాహనాలలో వేయాలి .ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని కూడ నిర్మూలిద్దాం.మన ఇల్లు శుబ్రంగ ఉంచుకున్నట్లు మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడ శుభ్రంగా ఉంచుదాం ,పర్యావరణానన్ని కూడ కాపాడుకొందం అని మాట్లడడం జరిగింది .ఈకార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ వహిద్ ,ఎండి షకీల్ పాషా ,=జూ లావణ్య ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 18, 2026:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన పర్వీన్ సుల్తానా, ఫర్జానా నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కమ్మరి రాజేశ్వరి నిరుపేద అయిన తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన ముజ్జిగ స్వప్న కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్ సి నేతకాని గూడెంలో మంజూరు అయిన బోర్ వెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం వినాయక నగర్ కాలనీవాసులు తమ కాలనీలో ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న బీడీ ఫ్యాక్టరీని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మాకులపేట గ్రామానికి చెందిన ముత్తినేని రాజమణి తన పొలంలో సాగు చసిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందులు పూర్తిగా నాశనం చేశాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 64 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడిన జిల్లా అధికారులు తమ మండలాల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, దిగుమతి, హమాలీల సంఖ్య పెంపుదల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు పర్యాటక రంగం ఆధ్వర్యంలో నిర్వహించవలసిన కార్యక్రమాల సంబంధిత కరపత్రాలు, గిరిజనుల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన జన జాతీయ గరిమ ఉత్సవ్ 2026 సంబంధిత గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. యువ టూరిజం క్లబ్, అవగాహన కార్యక్రమాలు, హెరిటేజ్ వాక్, స్థానిక ఇన్ఫ్లుయెన్సర్/యూట్యూబర్స్తో సమావేశం, స్వచ్ఛత, టూరిజం బ్రాండ్ విడుదల, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ లో భాగంగా గిరిజన గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, ఆరోగ్యం, విద్యుత్, ఇండ్ల నిర్మాణం వంటి కనీస సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీస్ శాఖ

**శాంతి సామరస్యాలతో బక్రీద్ పండుగ జరుపుకోవాలి: డీఎస్పీ ఆదినారాయణ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే18(మీడియా టుడే):**

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, మత సామరస్యాన్ని కాపాడేందుకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ అండ్ ఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో వివిధ మతాల పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ పండుగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. మత పెద్దలు ప్రజల్లో సమన్వయం పెంపొందిస్తూ మత సామరస్యాన్ని బలోపేతం చేయాలని కోరారు. పండుగ ఏ మతానికి చెందినదైనా సామరస్యం సమాజంలో మంచి సంబంధాలను పెంపొందిస్తుందని తెలిపారు.బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. ఎవరైనా గొడవలు సృష్టించే ప్రయత్నం చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు పుకార్లు, అసత్య ప్రచారాలను నమ్మకుండా పోలీసులకు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. పండుగలను స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకొని జిల్లాలో శాంతి సామరస్యాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ సీఐ కరుణాకర్, త్రీ టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 18, 2026:**

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు చేపట్టిన తెలంగాణ మారథాన్-ఫిజికల్ లీటరసి కార్యక్రమంలో డి సి పి భాస్కర్, గుడిపేట 13వ పటాలము కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఎ. సి. పి. ప్రకాష్, యువతీ యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం యువ భారతదేశం అని, దేశంలో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత అత్యంత కీలకమని, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగి ఉండాలని, వ్యాయామం, యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. "నో టు డ్రగ్స్ - ఎస్ టు ఎక్సర్సైజ్" నినాదం దిశగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మత, మానసిక ఆందోళనల నుంచి బయటపడవచ్చు అని, అనారోగ్యం దరిచేరకుండా కాపాడుకోవచ్చని తెలిపారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నమ్మించి మోసం చేయడంలో సిద్ధహస్తుడు నరేంద్ర మోడీ

**కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి - సిపిఐ డిమాండ్**

**మీడియా టుడే గరిడేపల్లి మే 18:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి ప్రభుత్వం, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు కూడా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నమ్మించబోమే పెంచ భూమిని ప్రజలను నిర్మించి ఓట్లు వేయించుకొని ఎన్నికలు గెలిచిన తర్వాత తపాల వారీగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలను నమ్మకంలో మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారం మోపిందనిఆయన అన్నారు. భారతదేశం వెలిగిపోతుంది పేదరికం లేని దేశంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సందర్భంగా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాట్లాడిన మాటలు అన్నీ నీటి బుడగల లాగా అయ్యాయని ఆయన అన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి పేదవారి నడ్డి విరచడమేనా మీరు చెప్పే మాటలకు అర్థం అని ఆయన అన్నారు.నిత్యావసర ధరలు పెరిగి ప్రజలుఆర్థికంగా సతమతమవుతున్నటువంటిఈ పరిస్థితులలో వంటగ్యాసు ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజలను ఇంకొంచెం ఆర్థికంగా అణిచివేతకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విదేశీ పెట్టుబడులకు కార్పొరేట్ శక్తులకు బడా బూర్జువా బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆయన అన్నారు కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పట్టించుకోకుండా, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి,ప్రజల పై మరింత ఆర్థిక భారాన్ని మోపుతూ, వున్నారని అన్నారు. పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, , కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్, ఈద చిన్న భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్

**పెట్రోల్ డీజిల్ ధర పెంపుపై భగ్గుమన్న సిపిఎం**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



పెట్రోల్ డీజిల్ ధరల పెంపు ప్రభావం పేద ప్రజల నడ్డి విరిచిందని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మోడీ ప్రభుత్వం పై మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం నిరసిస్తూ సోమవారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు నిరసన తెలుపుతూ కేంద్ర దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ద్రవయోల్బణంతో అల్లాడుతున్న సామాన్యులపై ధరల భారాన్ని మోపిందని ఈ క్రమంలో ఇంధన ధరలు పెరుగుదల వలన ప్రయాణ ఖర్చులు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల పూర్తి కాగానే ప్రజలపై బారాన మోపిందని విమర్శించారు.దేశ ప్రజల పై మోపుతున్న ధరలు బాదుడు వలన ఆర్థికంగా ప్రజలు చితికి పోతున్నారన్నారు. ఇరాన్, అమెరికా ,ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతుంది కాబట్టి పొదుపు చర్యలు పట్టాలని ప్రధాని మోడీ చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు,అమెరికాకు దాసోహం చేస్తూ ప్రజలని పెరిగిన ధరలు భరించాలని చెప్పటం,బంగారం కొనవద్దు, ఆఫీసులకు వెళ్ళవద్దు. యూరియాను మానేయండి, విదేశీ ప్రమాణాలు మానుకోండి అని చెప్పటం హాస్యాస్పదమన్నారు. పెంచిన డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మొండి వైఖరి ప్రదర్శిస్తే భవిష్యత్తులో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో గామాస్ జోగయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్ లాల, కన్నెబోయిన శ్రీను, దేవరకొండ రామకృష్ణ,షేక్ మస్తాన్ ,నక్క పుల్లారావు, భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా లో రెడ్‌క్రాస్ ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా బ్యూరో మే18(మీడియా టుడే)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ చైర్మన్ శివ్ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 1 వ తేదీ నుండి మే , 31 వ తేదీ వరకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, సేవా గుణం కలిగిన ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ స్పెషల్ మెంబర్షిప్ డ్రైవ్ కొరకు డేటా కేంద్రాన్ని జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనము లో ఏర్పాటు చేయడం జరిగిందని, సభ్యత్వ వివరాల కొరకు కోశాధికారి, స్పెషల్ డ్రైవ్ ఇన్చార్జి శిరుప సతీష్ కుమార్ ను 9948427050 నెంబర్ లో లేదా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్ ను 9394774644 లో సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి అల్లం రాజ్ కుమార్, బాసాని రామమూర్తి, మాడిశెట్టి దేవేందర్, ఎనగందుల శంకర్, గైని సతీష్ తదితరులు సభ్యత్వం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, పాలక మండలి సభ్యులు కొట్టె రాజి రెడ్డి, సభ్యులు ఏళ్ల మధుసూదన్, పిట్టల మధు, రెడ్ క్రాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, నిరుద్యోగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**యూబీఐ సామాజిక సేవలు అభినందనీయం**

**తెలంగాణ రాష్ట్రం దేశానికి మోడల్ గా నిలుస్తోంది**

**ఆర్ఎస్ఈటిఐ ప్రారంభోత్సవంలో ఎంపీ మల్లు రవి**



జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 18) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను మహిళలు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి అన్నారు. యూబీఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా గద్వాలలో ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఈటిఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీ మల్లు రవి ప్రారంభించారు.పూజ కార్యక్రమాల అనంతరం శిక్షణ కేంద్రం వివిధ విభాగాలను రిబ్బన్ కట్ చేసి ముఖ్య అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతకు కుట్టు మిషన్ తో పాటు వివిధ అంశాల్లో బ్యాచ్ లవారీగా శిక్షణ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడమే కాక కుట్టుమిషన్లను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి సంబంధిత అధికారులు ప్రైవేటు రంగంలోను ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. ముద్ర, విశ్వకర్మ, పీఎం ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకాల ద్వారా నిరుద్యోగులకు వివిధ బ్యాంకులలో రుణాలు మంజూరు చేస్తున్నందున స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. డెయిరీ, కోళ్ల ఫారం వంటి రంగాల్లోనూ రాణించవచ్చన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా బ్యాంకులు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. మెప్మా, ఐకెపి ఆధ్వర్యంలోనూ స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు పెద్ద ఎత్తున రుణాలు ఇస్తుండడంతో సద్వియోగం చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువత ఆర్థిక ప్రగతికి సహకరిస్తున్న యూబీఐ సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. గద్వాలతోపాటు నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు కూడా గతంలో యూబీఐ సహకరించిందన్నారు. ఆయా జిల్లాలో ఆర్ఎస్ఈటిఐ నూతన భవన నిర్మాణాలకు ఎకరా చొప్పున స్థలం కేటాయించినందున యూబీఐ ఉన్నతాధికారులు బడ్జెట్ మంజూరు చేస్తే వచ్చే ఆరు నెలల్లోనే నిర్మాణాలను పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకంతో గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తుండడంతో పలు రాష్ట్రాలు స్ఫూర్తి పొంది ఇటువంటి పథకాలను అక్కడ కూడా అమలు చేస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే మోడల్ గా నిలుస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆర్ఎస్ఈటిఐ గతంలో ఉమ్మడి జిల్లాల్లోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేదని, ప్రస్తుతం కొత్త జిల్లాలలోనూ ప్రారంభించడం అభినందనీయమన్నారు. కనీసం పదవ తరగతి చదివి 19 నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగులకు టైలరింగ్, ఎలక్ట్రీషియన్, ఫోటోగ్రఫీ, ప్లంబింగ్, తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నారని భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత కోర్సులను కూడా నేర్పించేందుకు అవకాశం ఉందన్నారు. శిక్షణ కేంద్రంలో భోజన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నందున నిరుద్యోగులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. మొదటి బ్యాచ్ లో టైలరింగ్ లో శిక్షణ తీసుకుంటున్న వారిని చూసి మిగతా అంశాల్లో కూడా శిక్షణ పొందేందుకు నిరుద్యోగులు పెద్ద ఎత్తున కేంద్రానికి వస్తారని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఇందిర మహిళా శక్తి పథకం, పీఎంఈజీపి, ముద్ర, పిఎం ఇంటర్న్‌షిప్ వంటి పథకాలతో రుణాలు తీసుకొని స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొంది ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో చింతలపేట వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతిగృహంలో నిర్మించిన మరుగుదొడ్లను ఎంపీ, కలెక్టర్, ఇతర అతిథులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ నరసింహులు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముసాయిదా బేగం, యుబీఐ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, మహబూబ్ నగర్ రీజనల్ హెడ్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ హెడ్ మురళీకృష్ణ, డీఈవో విజయలక్ష్మి ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుచిత, ఎల్డిఎం శ్రీనివాసరావు, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు, యుబిఐ వివిధ శాఖల మేనేజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఆర్ఓ పద్మావతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే18(మీడియా టుడే):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా (డిఆర్ఓ) బాధ్యతలు స్వీకరించిన ఎస్. పద్మావతి సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖ పనితీరు, పరిపాలనా అంశాలపై స్వల్పంగా చర్చించారు.జిల్లా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

### - కలెక్టర్ అంకిత్ - బూర్గంపాడులో వివిధ శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే18(మీడియా టుడే):

ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని బూర్గంపాడులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో నిర్వహించింది. ఐడీఓసీ కార్యాలయంలోని ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందనతో కలిసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం బూర్గంపాడు అంబేద్కర్ నగర్, ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రెస్క్యూ, పునరావాస చర్యలను పరిశీలించారు.

**బోట్లతో రెస్క్యూ.. పునరావాస కేంద్రాలకు తరలింపు..**

మాక్ డ్రిల్‌లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను లైఫ్ జాకెట్లు, బోట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించి, అంబులెన్స్‌ల ద్వారా పునరావాస కేంద్రాలకు చేర్చే విధానాన్ని ప్రదర్శించారు. బూర్గంపాడు ఎస్సీ కాలనీ నుంచి 10 మంది గర్భిణీలు, 45 మంది చిన్నారులు సహా 200 మందిని, 26 పశువులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అక్కడ త్రాగునీరు, భోజనం, వైద్య సేవలు, తాత్కాలిక ఆశ్రయం కల్పించారు. ఫైర్, రెవెన్యూ, వైద్య, ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖలు సమన్వయం తో సేవలు అందించాయి.



**గోల్డెన్ అవర్‌లో స్పందన ప్రాణరక్షణకు కీలకం..**

పునరావాస కేంద్రాలు, వైద్య శిబిరాలు, పశువైద్య సేవలను పరిశీలించిన కలెక్టర్ అంకిత్ అత్యవసర పరిస్థితుల్లో ముందస్తు అప్రమత్తత, శాఖల సమన్వయం ఎంతో అవసరమన్నారు. విపత్తుల సమయంలో "గోల్డెన్ అవర్"లో తీసుకునే చర్యలు ప్రాణనష్టాన్ని తగ్గించడంలో కీలకమని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచిస్తూ, భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇలాంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, బూర్గం పహాడ్ తాసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు,ఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్ డి ఆర్ ఎఫ్,ఎన్ ఎస్ సి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక తో పర్యాటక రంగానికి సరికొత్త కళ

**జిల్లాలో పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా విభిన్న కార్యక్రమాలు.**

**హెరిటేజ్ వాక్, పర్యాటక క్లబ్ పోస్టర్స్ ను ఆవిష్కరణ.**

**జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



ములుగు జిల్లా మే18(మీడియా టుడే) 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్లో పర్యాటక శాఖకు సంబంధించిన బ్రోచర్, పోస్టర్ ను ఆవిష్కరించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వ సంపదను, పర్యాటక శోభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 18 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తేదీ.20-05-2026 బుధవారం ములుగు మండలంలోని జాకారం శివాలయం వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీకి ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు. తేది.21-05-2026 గురువారం యూట్యూబర్స్ సోషల్ మీడియా, ఇన్ఫ్లుయెన్సర్స్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ, జిల్లా స్పోర్ట్స్ అధికారి, టూరిజం శాఖ సిబ్బంది, గైడ్స్, టూరిస్ట్ పోలీస్, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా.వాసం వెంకటేశ్వర్ రెడ్డి,IAS

### -అధికారులతో 'SIR' సమీక్షా సమావేశం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 18:

ఈరోజు మే 18న అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, IAS, తెలంగాణ 62- సనత్ నగర్ ఈఆర్ఓ కార్యాలయంలో ఎన్నికల నమోదు అధికారి, సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం, 4గురు సహాయ ఎన్నికల నమోదు అధికారులు (AEROs), బీఎల్ఓ సూపర్వైజర్లు మరియు బీఎల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు సీఈఓ గారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం (ECI) మూడో దశ SIR షెడ్యూల్ను ప్రకటించిందని మన తెలంగాణలో SIR కార్యక్రమం 2026 జూలై 25వ తేదీ నుండి ప్రారంభం కానుందని పేర్కొన్నారు, మరియు ఈ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వివరిస్తూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించడం మరియు అనర్హుల పేర్లు జాబితాలో ఉండకుండా చూడాలని తెలిపారు. 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటర్లందరినీ 2002 ఓటరు జాబితాతో అనుసంధానించాలని సూచించారు.పట్టణ ప్రాంత నియోజక వర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా జరుగుతుందని, బీఎల్ వోలు అందరూ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించి త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని దీనికోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బి.ఎల్.ఏ ల సహాయం తీసుకోవాలని, రెసిడెన్షియల్ welfare association (RWA) లతో సమావేశాలు నిర్వహించాలని, ఆబ్సెంటీస్, Shifted & Dead (ASD)ఓటర్లను గుర్తించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎం‌ఆర్, ఎంఆర్ ఓటర్లను గుర్తించాలని ఆదేశించారు. ఓటర్లందరూ కూడా సహకరించి అందరూ మ్యాపింగ్ చేయించుకోవాలని కోరారు. 62-సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతుందని, కావున నియోజకవర్గ ఇంచార్జి లు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో శ్రీమతి A. సుజాత, ERO ,AERO, BLO supervisors, BLOs పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మే18(మీడియా టుడే)



సోమవారం తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను ములుగు జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు గిరిజన సంస్కృతి సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో పూజారులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

# 'సబ్సే దూర్ - సబ్సే పహలే'తో ఏజెన్సీలో ప్రత్యేక కార్యాచరణ

### - గిరిజనుల వద్దకే సంక్షేమ పథకాలు: ఐటీడీఏ పీఓ రాహుల్

భద్రాచలం,మే 18,(మీడియా టుడే):

ఏజెన్సీ ప్రాంతాల్లోని మారుమూల అటవీ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా అందించేందుకు "జన్ భాగీదారి -- సబ్సే దూర్, సబ్సే పహలే" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన జన్ జాతీయ గరిమ ఉత్సవ్--2026 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాల వద్దకు అధికారులు నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, అటవీ ఆధారిత జీవనోపాధి, తాగునీరు, పశుపోషణ, బీమా పథకాలు, జాబ్ కార్డులు, రేషన్ కార్డులు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఓటర్ కార్డులు, బ్యాంకు ఖాతాలపై అవగాహన కల్పించి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 130 గ్రామాలు,



ఖమ్మం జిల్లాలోని 30 గ్రామాల్లో అధికారులు ఇంటింటికి వెళ్లి గిరిజనుల సమస్యలను గుర్తించి సంక్షేమ పథకాల ప్రతిపాదనలు సిద్ధం చేస్తారని తెలిపారు. ఈ నెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి నిపుణులైన వైద్యులతో ఆరోగ్య పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, ఐటీడీఏ యూనిట్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. కార్యక్రమాల వివరాలు, ఫోటోలు, డాక్యుమెంటేషన్‌ను ప్రత్యేక యాప్ ద్వారా ఐటీడీఏ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, పీవీటీజీ అధికారి గన్యా, ఈఈ మధుకర్, ఏడిఎంహెచ్ఓ సైదులు, ఎస్డీసీ ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ఘనంగా ప్రారంభమైన యువజన, క్రీడల వారోత్సవాలు

### 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 6 రోజుల కార్యక్రమం యువజన క్రీడల శాఖ అధికారి బి.రామ్మోహన్

ములుగు జిల్లా ములుగు మే18( మీడియా టుడే)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లాలో ఈనెల 18 నుండి 23 వరకు యువజన మరియు క్రీడల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం మే 18న జిల్లా,మండల స్థాయిలలో ఫిట్ ఇండియా యాక్టివ్ తెలంగాణ మారథాన్ అండ్ ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.జిల్లా స్థాయిలో ఉదయం 8:30 గంటలకు సంక్షేమ భవనం నుండి ప్రారంభమైన ఈ రన్‌కు క్రీడా సంఘాలు, విద్యార్థులు, కోచ్‌లు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.18-05-2026 ఫిట్ ఇండియా యాక్టివ్ తెలంగాణ: మారథాన్ & ఫిజికల్ లిటరసీ జిల్లా మండల స్థాయి19-05-2026కెరీర్ స్కిల్ డెవలప్మెంట్ డే -- నైపుణ్యాల సాధికారత, ఉజ్వల భవిష్యత్తు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి20-05-2026 యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ -- లక్ష్యంతో నడవండి, భవితకు స్ఫూర్తినివ్వండిజిల్లా స్థాయి21-05-2026 ప్లే & పార్టిసిపేట్ -- స్పోర్ట్స్ డే జిల్లా స్థాయి22-05-2026 సెర్వ్ & సపోర్ట్ -- క్లీన్ తెలంగాణ కోసం యువత మండల, అసెంబ్లీ & జిల్లా స్థాయి23-05-2026ద్వార సాధన -- ప్రతిభకు తగిన అవకాశాల కల్పన జిల్లా స్థాయిములుగు జిల్లాలోని క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువతీ యువకులు, విద్యార్థులు ఈ ఆరు రోజుల పాటు జరిగే వివిధ కార్యక్రమాలలో అత్యధిక సంఖ్యలో పాల్గొని, ఈ యువజన క్రీడా వారోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.



## నిఖా వేడుకలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 18**



నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ కుమార్తె నిఖా వేడుక సోమవారం రాంపూర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ లు బాపు రెడ్డి,బాదే.చంద్రం మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,నాయకులు రంజిత్ గౌడ్, సదా శివ లింగం,శ్రీకాంత్ గౌడ్, నగేష్,విజయ్, ఎల్లం యాదవ్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ డాక్టర్ మృతి గ్రామానికి తీరనిలోటు సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, మే 18(మీడియా టుడే)–:**



నడిగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కందాల కృష్ణ అకాల మృతి గ్రామానికి తీరనిలోటని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఉదయం మృతి చెందిన కృష్ణ మృతదేహానికి పూలమాలలేచి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గ్రామీణ వైద్యుడిగా పని చేస్తూ అందరితో కలివిడిగా ఉండే కృష్ణ డాక్టర్ మృతి ఎంతో బాధాకరమని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్న లింగయ్య,మామిడి రామకృష్ణ,గుండు మహేందర్ ప్రసాద్,కాసాని మాధవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాసు,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ నాయకులు పందిరి వెంకటరెడ్డి,కాసాని వెంకన్న,నక్క పుల్లయ్య, వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పందిరి వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పల్లపు నాగేశ్వరావు, గ్రామస్తులు జలీల్, పల్లపు నాగేశ్వరరావు,దున్న అర్జున్,రఫీ,దినేష్,రంగయ్య, నజీర్,వెంకటేష్,తదితరులు ఉన్నారు.

## ములుగు జిల్లా రైతుల వరి ధాన్యం రవాణా సమస్యల పట్ల సమావేశం నిర్వహించిన ములుగు డీఎస్పీ రవీందర్

### పాల్గొన్న ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

**ములుగు జిల్లా మే18(మీడియా టుడే)**




ములుగు జిల్లాలో యాసింగి పంటలకు రైతులు పండించిన వరి ధాన్యం రవాణా చేయడానికి లారీల కొరత ఉన్నందున మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు ములుగు డీఎస్పీ రవీందర్ గారి ఆద్వర్యంలో సమావేశం నిర్వహించగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్ గారు,పౌర సరఫరాల శాఖ అధికారులు,రవాణా శాఖ అధికారులు,లారీ అసోసియేషన్ సభ్యులు,పోలీస్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం రైస్ మిల్లులకు రవాణా ఇబ్బంది లేకుండా రైస్ మిల్లులో తొందరగా అన్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకునే విధంగా సమావేశం నిర్వహించడం జరిగిందిలారీ ఓనర్ అసోసియేషన్ మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పౌర సరఫరాల అధికారులు సానుకూలంగా స్పందించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చేస్తామని హామీ ఇచ్చారు

## మందుల దుకాణాల బందుకు సహకరించాలి

**రాయికల్-మీడియా టుడే-మే 18:**



రాయికల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆన్లైన్లో ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని.. .కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న తలపెట్టిన బందును విజయవంతం చేయాలని కోరుతూ రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ నాగార్జున, ఎస్సై సుదీర్ రావులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గరిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 20న మందుల దుకాణాల బందు దృష్ట్యా ఎవరైనా మందులు కావలసినవారు ఒకరోజు ముందే కొనుగోలు చేసుకోవాలని కోరారు. బందుకు ప్రతి మెడికల్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిపురం గణేష్, సభ్యులు గడ్డల శ్రీనివాస్, రంజిత్, నాగమల్ల శ్రీకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

### మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి

### గ్రామ స్థానిక సర్పంచ్ కవిత రాం మోహన్ రెడ్డి



**మర్కుక మే 18(మీడియా టుడే)**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల సర్పంచ్ ల పోరం కార్యదర్శి గ్రామస్థానిక సర్పంచ్ కవిత రాం మోహన్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెనరాజ్ నర్సింలుకు 30,000రూపాయలు చందా అభికి 9000 రూపాయలు సలేంద్రం వంశీకి 24500 రూపాయలు సలేంద్రం సాయి తేజకు 51000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కుల రూపంలో విడుదలైన చెక్కులను మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి గ్రామస్థానిక సర్పంచ్ కవిత రాం మోహన్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోదా ఆంజనేయులు ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ వార్డు మెంబర్లు శ్రీశైలం యాదవ్ నాయకులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### అడవి మంటలపై నిర్వహించిన మాక్ డ్రిల్‌ను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా (తాడ్వాయి మండలం)మే18(మీడియా టుడే)**

ములుగు జిల్లా తాడ్వాయి డివిజన్ పరిధిలోని తాడ్వాయి టీ రేంజ్, లవ్వల సెక్షన్ దేవునిగుట్ట వెస్ట్ బీట్‌లో అడవి మంటల నిర్వహణపై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు సోమవారం ములుగు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అడవి మంటల మాక్ డ్రిల్ ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి మాక్ డ్రిల్ తీరును పరిశీలించారు.39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్ ఠాకూర్ మాక్ డ్రిల్ కు పరిశీలకుడిగా వ్యవహరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అడవి మంటలు సంభవించడానికి గల కారణాలు, వాటిని నివారించే చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అడవి మంటల వల్ల వన్యప్రాణులు, అటవీ సంపద, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ఎవరు కూడా ఎట్టి పరిస్థితుల్లో అడవికి నిప్పు అంటించరాదని ఉద్దేశపూర్వకంగా అటవీ ప్రాంతానికి హాని కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.విన్యాసంలో భాగంగా సిబ్బంది అడవి మంటలను సురక్షితంగా అదుపు చేసే విధానాలను అడవి ప్రత్యక్షంగా ప్రదర్శించారు. క్విక్ రెస్పాన్స్ టీం బ్లోయర్స్, రేకర్స్, బీటర్స్, ఫైర్ రేక్ వంటి అగ్నిమాపక పరికరాల వినియోగాన్ని వివరించింది. మంటలు వ్యాపించకుండా కౌంటర్ ఫైర్ లైన్లను సృష్టించే విధానాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు

- అనుమతులు లేని గదిని సీజ్ చేసిన వైద్యశాఖ
- గైనకాలజిస్ట్ లేకుండానే స్కానింగ్ మిషన్ గుర్తింపు



**చర్ల,మే 18,(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ ఆదేశాల మేరకు సోమవారం పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో చర్ల మండలంలోని స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రుల యాజమాన్యాలకు సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందిన తర్వాత మాత్రమే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా వైద్య సేవలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తనిఖీలలో భాగంగా చర్లలోని సాగర్ హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్ లేకుండానే స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో గ్రామపంచాయతీ మరియు పోలీస్ శాఖ అధికారుల సమక్షంలో స్కానింగ్ మిషన్ ఉన్న గదిని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారికి సమర్పించారు. అనుమతులు, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న వైద్య సంస్థలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, చట్టబద్ధమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి తనిఖీలు అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామదాస్, చర్ల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, గ్రామపంచాయతీ వీఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మావోయిస్టుల ప్రభావం గణనీయంగా తగ్గడానికి కారణం »SIB’ అధికారులు - డీజీపీ సీవీ ఆనంద్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 18:**

ప్రత్యేక నిఘా శాఖ (SIB)ను సందర్శించి,ప్రస్తుత మావోయిస్టుల పరిస్థితి,కొనసాగుతున్న తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు మరియు తెలంగాణ భద్రత, శాంతిని నిర్ధారించడానికి చేపడుతున్న నిఘా చర్యలను సమీక్షించిన తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్.వామపక్ష తీవ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో మరియు అజ్ఞాతంలో ఉన్న సీపీఐ (మావోయిస్టు) కేడర్‌లు పెద్ద ఎత్తున లొంగిపోయేలా చేయడంలో SIB అధికారులు, సిబ్బంది కనబరిచిన అద్భుతమైన కృషిని ఆయన అభినందించారు.తెలంగాణలో మావోయిస్టుల ప్రభావం గణనీయంగా తగ్గడం అనేది మన బలగాల నిబద్ధత, సమన్వయం మరియు నిఘా ఆధారిత పోలీసింగ్‌ను ప్రతిబింబిస్తుంది అని అన్నారు.లొంగిపోయిన కేడర్‌ల పునరావాసం మరియు పునరేకీకరణ చర్యలను కూడా సమీక్షించారు.వారు విజయవంతంగా సమాజంలో తిరిగి కలిసిపోవడానికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ఆధారిత శిక్షణ మరియు నిరంతర మద్దతు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన డీజీపీ.మారుతున్న భద్రతా వాతావరణంలో, ఎ×దీ తప్పనిసరిగా కొత్త సవాళ్లకు అనుగుణంగా మారాలి, మారుతున్న సామాజిక సరళిని మరియు సోషల్ మీడియా పోకడలను, ముఖ్యంగా యువత మరియు ప్రజాశాంతిపై ప్రభావం చూపే వాటిని నిశితంగా అధ్యయనం చేయాలి, మరియు భవిష్యత్ భద్రతా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో చతెలంగాణపోలీసులకు మద్దతు ఇవ్వాలి అని తెలిపారు.

## బండారుపల్లి పంట పొలాల దారి సమస్యకు త్వరలో మోక్షం

### 33 ఫీట్ల మెటల్ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం

**ములుగు జిల్లా (బండారుపల్లి)మే18(మీడియా టుడే)**

ఎన్నికల హామీల అమలులో భాగంగా బండారుపల్లి గ్రామంలోని పంట పొలాల దారి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. పొలాలకు సరైన దారి సౌకర్యం కల్పించాలంటూ స్థానిక రైతులు కోరిన వెంటనే స్పందించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు చేపట్టారు.మంత్రి సీతక్క ఆదేశాల మేరకు =డదీ జుజు రాఘువేంద్ర, ఐజు లతో కూడిన అధికారుల బృందం సోమవారం నల్లకుంట బాటను క్షేత్రస్థాయిలో సందర్శించింది. అక్కడికక్కడే ప్రత్యక్ష సర్వే నిర్వహించి, 33 ఫీట్ల మెటల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్లను సిద్ధం చేసి సాంక్షన్ మంజూరుకు పంపించారు. ఈ పనులను అత్యంత త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.తమ సమస్యపై సానుకూలంగా స్పందించి, రికార్డు స్థాయిలో నిధుల మంజూరుకు చొరవ చూపిన మంత్రి సీతక్కకు, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ గారికి 10వ వార్డ్ కౌన్సిలర్ పొడాలా సుస్మిత మరియు 11వ వార్డు కౌన్సిలర్కేశెట్టి నవీన్ మరియు గ్రామ రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రేవంత్ యాదవ్, కాంగ్రెస్ కమిటీ బండారుపల్లి అధ్యక్షులు నెల్లూట్ల రాజన్న, స్థానిక నాయకులు గూడెపు రాకేష్, గున్నాల సదానందం, రైతు ప్రతినిధులు బానోత్ వెంకట్రాం, సముద్రాల రాజేశ్వరరావు, దొమ్మటి రాజు, సిద్ధిరాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు



## ఎప్ సెట్‌లో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రతిభ

### అత్యుత్తమ ర్యాంకులు సాధించిన కాలేజ్ విద్యార్థులు.

### అభినందించిన కాలేజ్ యాజమాన్యం




**కోదాడ, మే 18 (మీడియా టుడే)–:**

ఆదివారం ప్రకటించిన ఎప్ సెట్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజ్ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కాలేజ్ కు చెందిన మండవ శ్రీశశి 1858 ర్యాంకు సాధించగా, పొనగండ్ల పల్లవి 2341 ర్యాంకు, లక్కం రక్షిత 3130 ర్యాంక్, పొందూరు అమృత సుధావర్షిణి 4849 ర్యాంకులు సాధించారు. వీరితో పాటు చలికంటి త్రివేణి 9117 , రెహానా భాను 11386, భుక్య లక్ష్మీపార్వతి 12361, ఆంగోటు మేఘన 14270, బొజ్జ గణేష్ 14685, పులి రితిక 14696 ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి తెలిపారు. వీరు కాక మరో 6గురు విద్యార్థులు 20వేల లోపు ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ , అకడమిక్ అడ్వైజర మైనం రామయ్యలు అభినందించారు. తమ కాలేజ్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, లెక్చరర్ నటరాజ్, క్యాంపస్ ఇంచార్జ్ లు మౌనిక, ప్రవీణ్, పలువురు లెక్చరర్లు లు పాల్గొన్నారు.

# ఈత చెట్లు దగ్ధం

**రాయికల్-మీడియా టుడే-మే 18:**



రాయికల్ మండలం ఇటిక్యాల శివారు ఈత వనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించటంతో ఈత చెట్లు కాలి బూడిదయ్యాయి. ఇదే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇది నాలుగోసారి అని...ట్రాన్స్‌ఫార్మర్ శిథిలావస్థకు చేరిందని..దానిని మార్చాలని, మరమ్మతులు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందించలేదని బాధిత గీతాకార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గీతా కార్మికుల సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్, మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్ లు మాట్లాడుతూ నష్టపోయిన గీతా కార్మికులకు కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున తక్షణ పరిహారం అందించాలని, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను 48 గంటల్లో తొలగించాలని, ఈతవనాల వద్ద వేసవి ఫైర్ సేఫ్టీ చర్యలు చేపట్టాలన్నారు.

## కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 19**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బల్కంపేట ఎల్లమ్మ తల్లిని చీర్యాల గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ - ఇందిర దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ మంటపంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందజేసి, అనంతరం అమ్మవారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను చైర్మన్ దంపతులకు అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చీర్యాల ఆలయ ధర్మకర్తలు శ్రీహరి దంపతులు, హరి మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నీతి అయోగ్ ద్వారా అకాక్షింత జిల్లా కార్యక్రమములో భాగంగా మౌళిక వసతులు కల్పనకు చర్యలు

## జిల్లా కలెక్టర్ కె హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే18( మీడియా టుడే):**

నీతి అయోగ్ ద్వారా సంపూర్ణత అభియాన్ లో భాగంగా అకాక్షింత జిల్లా కార్యక్రమములో జిల్లాలో మౌళిక వసతులకు కల్పనకు చర్యలు తీసుకుంటునట్లు కలెక్టర్ కె హరిత అన్నారు సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో దేశ రాజధాని న్యూ డిల్లి లోని నీతి అయోగ్ కార్యాలయం నుండి నీతి అయోగ్ సి ఈ వో నీతి చిబ్బార్ ఇతర ఉన్నత అధికారులతో కలిసి దేశంలోని అకాంక్షిత జిల్లా అకాక్షింత బ్లాక్ లో నీతి అయోగ్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు మౌళిక వసతుల కల్పన ఎంపవర్మెంట్ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కలెక్టర్ కె హరిత పాల్గొన్నారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి అయోగ్ ద్వారా అకాక్షింత జిల్లా కార్యక్రమము, అకాక్షింత బ్లాక్ కార్యక్రమము లో భాగంగా మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటూన్నామన్నారు తిర్యాని మండలంలో ఆర్ట్ విలేజ్ మరియు లైబ్రరి ప్రాజెక్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటూన్నామన్నారు ఈ కార్యక్రమములో డి వై ఎస్ ఓ వెంకటేశ్వర్లు అకాక్షింత మండల సమన్వయ కర్త బాలరాజు రాజారామ్ పాల్గొన్నారు.

# భట్రాజు కుల అభ్యున్నతికి కృషి చేస్తా

**కుల సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యం :చక్రహరి బాలరాజు**

**ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలి : వ్యాసభట్టు శ్రీవాణి**

**సామాజిక ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం : కీర్తి సంతోష్ రాజ్**



**హైదరాబాద్ (మీడియా టుడే):**

భట్రాజు కుల సభ్యుల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ భట్రాజు ఫెడరేషన్ నూతన చైర్మన్ చక్రహరి బాలరాజు పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో జరిగిన అభినందన కార్యక్రమంలో చక్రహరి బాలరాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా చక్రహరి బాలరాజు మాట్లాడుతూ, భట్రాజు కులానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పనిచేస్తాను. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో కుల సభ్యులకు పూర్తి స్థాయిలో సహాయం అందేలా కృషి చేస్తాను. యువత రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా ఎదగడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు.ఫెడరేషన్‌ను కేవలం పేరుకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే వేదికగా తీర్చిదిద్దుతామని, ప్రతి మండలం, ప్రతి జిల్లాలో కుల సభ్యుల సమస్యలను తెలుసుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యాసభట్టు శ్రీవాణి మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందాలి. భట్రాజు కుల సభ్యులు విద్యలో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో ముందుకు రావాలి. ముఖ్యంగా యువత ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి సంఘాలు మార్గనిర్దేశం చేయాలి అని అన్నారు. అలాగే మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యావంతులైన యువత సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘ బలోపేతం జరిగితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నారాయణ కాలేజీ విద్యార్థి వ్యాసభట్ యువన్ శివాన్ష ఎంసెట్‌లో 1250 ర్యాంక్ సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ, సమాజ అభ్యున్నతికి నాయకత్వం ఎంతో కీలకం. చక్రహరి బాలరాజు నాయకత్వంలో భట్రాజు ఫెడరేషన్ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నామన్నారు. సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారంలో యువ నాయకులు ముందుకు రావడం శుభపరిణామం" అని అన్నారు. అంతేకాకుండా కుల సంఘాలు కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం కాకుండా విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని సూచించారు.

# గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లతో తెలంగాణ గవర్నర్

**సమాజం మరియు దేశం పట్ల ఒక బాధ్యతగా ప్రజాసేవ చేయాలి -తెలంగాణ గవర్నర్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 18:**

ఈరోజు లోక్‌భవన్‌లో,తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా,డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (Dr. MCR HRD Institute) వైస్ చైర్మన్ & డైరెక్టర్ డా. శాంతి కుమారి (IAS Retd)నేతృత్వంలోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లతో సమావేశమయ్యారు.గౌరవ గవర్నర్ గారు ఆ యువ అధికారులను అభినందించి, వారి భవిష్యత్ వృత్తి జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ప్రతి అధికారితో ఆప్యాయంగా మాట్లాడి, ప్రజా సేవ పట్ల వారి నిబద్ధతను ప్రశంసించారు. ప్రొబేషనర్లను ఉద్దేశించి గౌరవ గవర్నర్ గారు మాట్లాడుతూ, "భవిష్యత్ పరిపాలనా నాయకులుగా, నిజాయితీ, కరుణ, అంకితభావంతో ప్రజలకు సేవ చేయాల్సిన కీలకమైన బాధ్యత మీపై ఉంది. ప్రజా సేవ అనేది కేవలం అధికార పదవి మాత్రమే కాదని, అది సమాజం మరియు దేశం పట్ల ఒక బాధ్యత అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి అని అన్నారు."వారి నిబద్ధత సుపరిపాలనకు, రాష్ట్ర అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# స్విమ్మింగ్ పూల్‌లో సదుపాయాలు మెరుగుపర్చాలి : టిబీజీకేఎస్. ర్లు



**మణుగూరు ,మే 18,(మీడియా టుడే):**

భద్రాద్రి స్టేడియం ప్రాంగణంలోని స్విమ్మింగ్ పూల్‌ను సోమవారం టిబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌లో మరిన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. ముఖ్యంగా కోతుల బెడద నివారణకు ఫెన్సింగ్, చిన్నారులు, మహిళలకు కూర్చునే బల్లలు, సరిపడా సేఫ్ గార్డులు, లైటింగ్ సదుపాయం, వాటర్ లీకేజీ సమస్య పరిష్కారం, అలాగే అధునాతన డస్ట్ కంట్రోల్ మిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.స్విమ్మింగ్ పూల్‌కు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

# మద్యం "సిండికేట్" అక్రమాలకు అడ్డూఅదుపూ లేదు!

**నెలవారీ మామూళ్లతో కళ్లు మూసుకున్న అబ్కారీ శాఖ సిఐ!**

**ఫోన్లో దొరకరు.. స్టేషన్లో ఉండరు - వార్తలు రాస్తే ఏమవుతుంది? సిఐ ధీమా!**




**భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా మే 18 మీడియా టుడే**

వ్యాప్తంగా సాగుతున్న బెల్ట్ షాపుల దందా సిండికేట్ వ్యవహారంలో స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారుల పాత్రపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నెలవారీగా అందుతున్న లక్షలాది రూపాయల మామూళ్లతో అబ్కారీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) పూర్తిగా కళ్లు మూసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిండికేట్ వ్యాపారుల నుండి వస్తున్న నల్లధనం మామూళ్లలో సింహభాగం ఈ ఎక్సైజ్ అధికారిదేనని నమ్మదగిన సమాచారం. ప్రభుత్వం ఇచ్చే జీతాల కంటే దాదాపు పది రెట్లకు పైగా ఈ సిండికేట్ ద్వారానే అక్రమ ఆదాయాన్ని సంపాదిస్తూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనే చర్చ జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది.

**వార్తలు రాస్తే ఏమవుతుంది? సిఐ ధీమా!**

మద్యం సిండికేట్ నిర్వహణ, బెల్ట్ షాపుల అక్రమ దందాపై పత్రికల్లో, మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ సదరు అబ్కారీ సిఐ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. "వార్తలు రాస్తే ఏమవుతుంది.. చూసుకుందాం" అనే ధీమాతో వ్యవహరిస్తున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమించి, ఏకంగా ప్రభుత్వ మద్యం గోదాముల నుంచే నేరుగా బెల్ట్ షాపులకు బల్క్ లోడ్లు ఎలా సరఫరా అవుతున్నాయని వివరణ కోరేందుకు రిపోర్టర్లు ఫోన్ చేసినా కనీసం సమాధానం ఇవ్వని పరిస్థితి నెలకొంది.

**ఫోన్లో దొరకరు.. స్టేషన్లో ఉండరు.**

ప్రజా సమస్యలపై, అక్రమాలపై స్పందించాల్సిన సదరు ఎక్సైజ్ సిఐ అటు ఫోన్లలోనూ దొరకరు, ఇటు స్టేషన్‌లోనూ అందుబాటులో ఉండరని సమాచారం. తనకున్న ఆర్థిక బలం, అంగ బలం ,రాజకీయ అండదండలను చూసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారుల స్థాయిలో తనకు గట్టి పట్టు ఉందని, తనను ఎవరూ ఏమీ చేయలేరనే అహంకారంతోనే విలేకరుల ప్రశ్నలకు సైతం సమాధానం దాటవేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ప్రభుత్వ ఆదాయానికి గండి.. పెచ్చరిల్లుతున్న అక్రమాలుకేవలం వైన్ షాపులు, బార్లలో మాత్రమే విక్రయించాల్సిన మద్యాన్ని ఊరూరా ఉన్న కిరాణా దుకాణాలు, పాన్ డబ్బాలు, బెల్ట్ షాపులకు తరలిస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే సిండికేట్ వ్యాపారులు ఎమ్మార్పీ కంటే అదనంగా రూ. 60 వరకు వసూలు చేస్తూ వినియోగదారుల జేబులు గుల్ల చేస్తున్నారు. యువత, కూలీలు ఈ మత్తుకు బానిసలై కుటుంబాలను రోడ్డున పడేస్తుంటే, అక్రమ సంపాదనతో అధికారులు, వ్యాపారులు మాత్రం కార్లు, బంగళాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో కోట్లకు పడగలెత్తుతున్నారు.

**ఉన్నతాధికారులు, ఏసీబీ స్పందించాలి.**

రాజకీయ బలం, అక్రమ సంపాదన చూసుకొని విర్రవీగుతున్న ఇలాంటి అధికారుల తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం స్థానిక తనిఖీలతో సరిపెట్టకుండా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు ఏసీబీ (ాజదీ) అధికారులు రంగంలోకి దిగి సదరు సిఐ అక్రమ ఆస్తులపై, సిండికేట్ మామూళ్లపై సమగ్ర విచారణ జరపాలని ప్రజా సంఘాలు, మహిళా శక్తి డిమాండ్ చేస్తోంది.

# లక్ష్యసాధనకు సమిష్టి కృషి అవసరం

**జీఎం దుర్గం రామచందర్ - - 2026--27 లక్ష్యాలపై పీకేఓసీ--2లో మల్టీ డిపార్ట్‌మెంట్ టీమ్ సమీక్ష.**

**- బొగ్గు ఉత్పత్తిలో కొత్త రికార్డులే లక్ష్యం : పీకేఓసీ--2 సమావేశంలో పిలుపు.**

**మణుగూరు ,మే 18,(మీడియా టుడే):**

మణుగూరు ఏరియాలో "మన సంస్థ -- మన గని -- మన బాధ్యత" అనే నినాదంతో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు సోమవారం పీకేఓసీ--2 గనిలో ప్రారంభమయ్యాయి. మే 18 నుంచి 20 వరకు ఏరియా వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా మల్టీ డిపార్ట్‌మెంట్ టీమ్ గనిని సందర్శించి మొదటి, రెండో షిఫ్ట్‌ల ఉద్యోగులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.సింగరేణిని ప్రభుత్వ, ప్రైవేట్ బొగ్గు సంస్థలకు ఆదర్శంగా నిలపాలంటే ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో పీకేఓసీ--2 గని 91 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుందని పేర్కొంటూ, 2026--27లో వంద శాతం లక్ష్యసాధన దిశగా మరింత కృషి చేయాలని జీఎం సూచించారు.మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 96.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం, కంపెనీ వార్షిక లక్ష్యమైన 65 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధనకు సమిష్టి కృషి అవసరమన్నారు.సమావేశంలో ఉత్పత్తి, ఉత్పాదకత, ఓబీ వెలికితీత, బొగ్గు రవాణా, నాణ్యత ప్రమాణాలు, రక్షణ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భారీ యంత్రాల పని గంటలు పెంచడం, షవెల్స్, డంపర్ల నిరుపయోగ సమయాన్ని తగ్గించడం ద్వారా ఉత్పత్తి పెంచవచ్చని అధి కారులు వివరించారు.భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మణుగూరులో మణుగూరు ఓసి విస్తరణ ప్రాజెక్టును 2.10 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ప్రారంభించే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సింగరేణి అమలు చేస్తున్న ఉద్యోగుల సంక్షేమ పథకాలు, కారుణ్య నియామకాలు, వైద్య సదుపాయాలు, ప్రమాద బీమా, రిటైర్డ్ ఉద్యోగుల మెడికేర్, మహిళా ఉద్యోగుల చైల్డ్ కేర్ లీవ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు."ఒకే కుటుంబం -- ఒకే లక్ష్యం -- ఒకే గమ్యం" అనే స్ఫూర్తితో పని చేస్తూ రక్షణ ప్రమాణాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి అని జీఎం దుర్గం రామచందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం శ్రీనివాస చారి,ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్,పీఓ పీకేఓసీ ,రమేశ్ ,ఏజిఎం (ఖ్ఙడి)రాంబాబు ,ఏజీఎం (పర్సనల్) రమేష్ ,ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు ,ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్,ఓసి-2 మేనేజర్ సురేశ్ ,ఫైనాన్స్ మేనేజర్ రమేశ్ ,అలాగే గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్ ,ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు ,సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి.మధన్ నాయక్ ,ఓసి-2 సంక్షేమ అధికారి వంశీ కృష్ణ, పికేఓసి-2 గని ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




# చైన్ స్నాచింగ్ దొంగ ఆరెస్ట్



**మిర్యాలగూడ, మే 18 (మీడియా టుడే**

: మిర్యాలగూడ పట్టణంలో మహిళ మెడలో నుండి బంగారు పుస్తెలతాడు ను దొంగిలించుకుపోయిన దొంగను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మిర్యాలగూడ పోలీసులు పట్టుకున్నారు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖరరాజు వన్ టౌన్ పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మే 11వ తేదీన రాత్రి నల్గొండ జిల్లా మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిది నార్కట్ పల్లి హైవే పక్కగా ఖలీల్ దాబా ముందు మందులవారి కాలనీ లో వైష్ణవి హోమ్స్ వద్ద సీసీ రోడ్డు పై ఇద్దరు మహిళలు వాకింగ్ చేస్తుండగా, నిందితుడు వారి వద్దకు యమహా బైక్ పై టోపీ, ముఖమునకు మాస్క్ దరించి వారి ఎదురుగా వచ్చి వాకింగ్ చేస్తున్న మహిళలలో ఒక మహిళా మెడలో బంగారపు పుస్తెలతాడు సుమారు మూడు తులాలు గలది స్నాచింగ్ చేసుకుని పరారైయ్యాడు.సంఘటన జరిగిన వెంటనే వచ్చిన సమాచారం మేరకు మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి వెళ్ళి అక్కడే ఫిర్యాది వద్ద కంప్లయింట్ తీసుకున్నారు. నేరం జరిగిన స్థలం నుండే ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాము అన్నారు. వెంటనే ఇట్టి కేసు విషయములు ఉన్నతాదికారులకు విన్నవించారు. ఇట్టి చైన్ స్నాచింగ్ కేస్ ను ఛాలెంజ్ గా తీసుకున్న నల్గొండ జిల్లా పోలీసులు, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ వన్ టౌన్ సిబ్బంది రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రత్యేక బృందాలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ టౌన్ లో నేరం జరిగిన ప్రదేశం నుండి సీసీ కెమెరాలు పరిశీలించి, అత్యధునిక సాకేంతిక పరిజ్ఞానంతో నేరం జరిగిన కొద్ది రోజులలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గొట్టిముక్కల నాగ చిన్న వెంకటేశ్వర్లు అలియాస్ గిరి, తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు, వయస్సు 22 సంవత్సరాలు, కులం.మాల, వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్, నివాసం బ్రహ్మానంద రెడ్డి నగర్, ముడివేముల గ్రామం, త్రిపురాంతకం మండలం, మార్కాపురం జిల్లా వాడుగా గుర్తించి, ఎంతో దాకచక్యముగా ఇట్టి నేరానికి పాల్పడిన దొంగను అట్టి బంగారు ఆభరణంతో పాటుగా హనుమాన్ పేట ఫ్లైఓవర్ దగ్గర లో మరొక స్నాచింగ్ కు చేయుటకు రెక్కి చేస్తుండగా రెడ్ హాండెడ్ గా పట్టుకోవడం జరిగింది అన్నారు.బంగారపు పుస్తెలతాడు అందాజ 24 గ్రాములు కలది సుమారు 3 లక్షల విలువ కలది, బైక్, నేరము చేసేటప్పుడు గుర్తు పట్టకుండా వాడిన టోపీ, ముఖమునకు మాస్క్, స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకోనైనది. ఇట్టి కేసును చేదించడం లో ప్రతేక ప్రతిభ చూపించిన వన్ టౌన్ సిఐ ఏం నాగభూషణరావు, ఎస్ఐ బిక్షమయ్య, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజు రామ్, బిక్కు నాయక్, కానిస్టేబుల్ నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, బి వీరబాబు, జి నర్సింహా, బి ప్రసాద్, జి రాజశేఖర్ రెడ్డి లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించినారు.

# సింగరేణి మెడికల్ బోర్డు పునరుద్ధరణ

**ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్**

**భూపాలపల్లి మీడియా టుడే మే 18**

భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఐఎన్టియుసిభూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పశునుటి రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల్లో ఇటీవల నెలకొన్న అనిశ్చితి పరిస్థితులపై ఐఎన్టి యుసి సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో ముఖ్య నేతల బృందం గత వారం హైదరాబాద్‌లో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో విస్తృత స్థాయి చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క , తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్ రెడ్డి తో కలిసి సింగరేణి కార్మికుల సమస్యలను పై చర్చించారు. సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఐఏఎస్, డైరెక్టర్ (పిఏడబ్ల్యు) గౌతమ్ పోట్రు ఐఏఎస్ లతో కూడా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చర్చల్లో ప్రధానంగా అంశాలు ప్రస్తావనకు వచ్చాయన్నారు.1. గతంలో మాదిరిగానే మెడికల్ బోర్డునిర్వహణకొనసాగించడం ,జూన్ నెల చివరి వరం లోపు పూర్తి చేస్తాం అదేవిధంగా మెడికల్ ఫిట్ అయినా డిపెండెంట్స్ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిని చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ గౌతమ్ పోట్రు హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.గతంలో జరిగిన రెండు మెడికల్ బోర్డులపైరివ్యూ నిర్వహించడం జరిగింది అన్నారు.1. కార్మికుల పిఈఆర్ కె ఎస్ పై విధిస్తున్న ఇన్‌కమ్ ట్యాక్స్‌ను రద్దు చేయడం జరిగింది.2. సొంత ఇంటి పథకంఅమలు.3.మెడికల్ ఫిట్ అయినా డిపెండెంట్స్ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిని చెయ్యడం.1. మారుపేర్ల మార్పు మరియు డిస్మిస్ అయిన కార్మికులసమస్యలపరిష్కారం.2. నూతన బొగ్గుగనులప్రారంభం.3. విజిలెన్స్ కేసుల పరిష్కారం.4. పెండింగ్ బకాయిల చెల్లింపు పై సమావేశం జరిగింది.ఈ అంశాలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి నట్లు డా. బి. జనక్ ప్రసాద్ తెలిపినట్టు రాజేందర్ వివరించారు.ముఖ్యంగా మెడికల్ బోర్డు పునరుద్ధరణకు,గత రెండు బోర్డులపైరివ్యూ నిర్వహించేందుకు యాజమాన్యం హామీ ఇచ్చిందని వెల్లడించారు. అదేవిధంగా కార్మికుల పిఈఆర్ కేఎస్ పై ఇన్‌కమ్ ట్యాక్స్ మాఫీ విషయాన్ని కూడాసానుకూలంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.సొంత ఇంటి పథకం అమలుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు డా బి జనక్ ప్రసాద్ తెలిపారు. అని రాజేందర్ ప్రకటనలో తెలియజేశారు.పై సమస్యల మీద అసెంబ్లీ లో కార్మిక గొంతు కై భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన గౌరవ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తన వాణి వినిపించారు.ఈ సమస్యల మీద తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించలని సబంధించిన శాఖ మంత్రి వర్యులకు , అధికారాలకు వెంటనే సమస్య పరిష్కారం చెయ్యాలని వారు రాష్ట్ర మంత్రి వర్గాని కోరడం జరిగింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులురాలు/ ఎస్సీ ఎం ఎల్ యు ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి మద్దినేని శేషా రత్నం , ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మి రెడ్డి, ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సెక్రటరీ రాజేష్ ఠాకూర్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ నాయకులు రవికిరణ్ సీనియర్ నాయకులు బి కుమార స్వామి, మండల శ్రీనివాస్, మధిర కొమురయ్య ,రాములు, అప్పం రాములు , రాజకిరణ్,దాసరి శ్రీనివాస్,తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఐ ఎన్ టి యు సి నాయకులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్,పిట్ సెక్రటరీలు కేటీకే-5 ఇంక్లైన్ : గట్టు రాజు,కేటీకే-8 ఇంక్లైన్: సంగం శ్రీనివాస్,అసిస్టెంట్ పిట్: కేటీకే-8 భేరి రాజయ్య, నాయకులు అజీమ్, దుర్గయ్య, జహీద్, టాగూర్ శ్రీనివాస్, సదానందం, బానయ్య , గుజుల మల్లయ్య, తజోడిన్, కంకణాల శ్రీనివాస్ రెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ సోషల్ మీడియా భూపాలపల్లి ఏరియా ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.



# అడవుల రక్షణకు ప్రజలు కృషి చేయాలి

### జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి - అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ కోసం మాక్ డ్రిల్




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే18( మీడియా టుడే):** అడవులు కాపాడడం అందరి బాధ్యత అందరూ ఈ విషయములో బాధ్యతగా మెలగాల్సిన అవసరం ఉందని జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి అన్నారు. ఆకస్మిక విపత్తు అటవీ అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు పై వివిధ శాఖల సమన్వయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో కాగజ్‌నగర్ డివిజన్‌లోని వేంపల్లి ఫారెస్ట్ లో సోమవారం మాక్ డ్రిల్ నిర్వహించారు.ఇందులో జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి పాల్గొని మాట్లాడారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అడవిలో అగ్నిప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలి ,వాటి కంట్రోల్ ఎలా అన్నది తెలుసుకునేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎస్ డీ ఆర్ ఎఫ్,రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, వెటర్నరీ, వైద్య ఆరోగ్య శాఖలు సహా మొత్తం 19శాఖలు మాక్ డ్రిల్ లో పాల్గొన్నాయి. పర్యావరణ సమతుల్యం కాపాడేందుకు అందరూ అటవీ శాఖ కు సహకరించాలని అన్నారు .మాక్ డ్రిల్ కోసం సమీపం లోని పెద్దబండ , కోసినీ గ్రామాలకు చెందిన 80 మందిని వేంపల్లి హరిణి పార్క్ రీ హ్యాబిటేషన్ సెంటర్ లో తరలించారు.జిల్లా ఫైర్ ఆఫీసర్ సురేశ్ కుమార్, ఎస్ డీ ఆర్ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, కాగజ్ నగర్ ఎఫ్ డీ ఓ అప్పయ్య, ఏఎంవీఐ రాజశేఖర్, అబ్జర్వర్ క్రాంతి, డీ పీఆర్వో సంపత్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ**

**ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు సూచనలు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, మే 18.** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా, తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వరుడి స్వామివారికి వెండి కిరీటం సమర్పించిన పొన్నం తరుణ్ గౌడ్

### లోకకల్యాణం కోసం స్వామివారి సేవలో యువనేత - కీసరగుట్టలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 19** ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి వెండి కిరీటాన్ని సమర్పించి తన ఆధ్యాత్మిక అభిమానం చాటుకున్నారు.ఆలయానికి చేరుకున్న తరుణ్ గౌడ్‌కు అర్చకులు, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వెండి కిరీటాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా తరుణ్ గౌడ్ మాట్లాడుతూ కీసర రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. లోక కళ్యాణార్థమై స్వామివారికి వెండి కిరీటాన్ని సమర్పించే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ కుటుంబ సభ్యుడు తటాకం అభిలాష్ శర్మ, ఘట్కేసర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కర్రె రాజేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం జర్నలిస్టుల ఇంటి కల- జూన్ 2తో నెరవేరుతుందా


### -టి. సంతోష్ చక్రవర్తి, టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ప్రజల హక్కుల కోసం నిరంతరం కలం పట్టే జర్నలిస్టులు నేడు తమ ఇంటి హక్కు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదంతో ఖమ్మం జర్నలిస్టుల కోసం 23 ఎకరాల 2 కుంటల భూమిని కేటాయించినప్పటికీ, ఇప్పటికీ ఆ ప్రక్రియ అమలులోకి రాకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జర్నలిస్టులు నేడు అద్దె ఇళ్లలో జీవిస్తూ తమకోసం కనీస గృహ భద్రత కోసం ఎదురుచూడటం దురదృష్టకరమన్నారు.ఇటీవల ప్రభుత్వం జూన్ 2లోపు జర్నలిస్టులకు తీపి కబురు అందిస్తామని ప్రకటించడం రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెంచిందని, అయితే ఖమ్మం జర్నలిస్టుల కోసం ఇప్పటికే ఆమోదం పొందిన భూమి అంశంపై మాత్రం స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న అంశాన్ని అమలు చేయకుండా కొత్త హామీలు ఇవ్వడం జర్నలిస్టుల్లో అయోమయాన్ని మరింత పెంచుతోందన్నారు. ప్రజల ఇళ్ల సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులకు తమకోసం మాత్రం న్యాయం జరగకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు.కొన్ని జర్నలిస్టు సంఘాలు హౌసింగ్ సొసైటీ ద్వారా స్థలాలు సాధ్యం కావని చెబుతుండగా, మరికొన్ని సంఘాలు ఏదో ఒక కోటా కింద అయినా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం విచారకర మన్నారు. అక్రిడేషన్ల పేరుతో అసలు పోరాటమైన గృహ హక్కుల అంశాన్ని పక్కనపెట్టి, కార్డుల కోసం జర్నలిస్టులు ఎదురుచూడాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే జర్నలిస్టులు, తమ హక్కు విషయంలో మాత్రం ఎందుకు యాచించాల్సి వస్తోందనే ప్రశ్న ఇప్పుడు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోందన్నారు.ఖమ్మం జిల్లా పోరాటాల చరిత్ర కలిగిన నేల అని, హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలకు ఈ జిల్లా సాక్ష్యమైందని గుర్తుచేశారు. ఇప్పుడు జర్నలిస్టుల గృహ హక్కుల అంశం కూడా అదే స్థాయి ఉద్యమంగా మారే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన 23 ఎకరాల భూమిని వెంటనే జర్నలిస్టులకు కేటాయించాలని, సంఘాలు వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒకే వేదికపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని టి. సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర అబ్కారి శాఖ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే18( మీడియా టుడే):** ఉమ్మడి జిల్లాలలోని మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు సోమవారం హైదరాబాద్ లోని మైనార్టీ సంక్షేమ కార్యలయంలోని ఉమ్మడి జిల్లా మైనార్టీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ కార్యదర్శి షఫీ ఉల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వేడమ బొజ్జు తో కలిసి ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో మంత్రి సమీక్షించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని మైనారిటీ లు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గం చూపాలన్నారు మైనార్టీ వసతి గృహాలలో , గురుకులాలలో మౌళిక సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయులు ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు మైనార్టీలు నివసిస్తున్న ప్రాంతాల్లో త్రాగునీరు పారిశుద్యం ప్రతిరోజు చేపట్టాలన్నారు షాది ఖానాల ఏర్పాట్లు మైనార్టీ ఫంక్షన్ హాల్ కబ్రాస్తాన్ లకు ప్రహరి గోడ నిర్మాణాలు రహదారులు ఏర్పాటు చేయాలన్నారు మైనార్టీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై కలెక్టర్ల చర్యలు తీసుకోవాలన్నారు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నదీమ్తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో అధికారులు మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొనారు.

## చేయూత పెన్షన్లకు కొత్త దరఖాస్తుల ఆహ్వానం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం 49వ డివిజన్ మామిళ్లగూడెం స్థానిక మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో నూతన పెన్షన్ దారుల నుండి ఆధార్ కార్డులు సేవించారు. ఈ సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు చేయుతనిచ్చేందుకు పెన్షన్ లు అందిస్తుందని తెలిపారు. 49 వ డివిజన్ లో పెన్షన్ లు కావాల్సిన వారు తమను సంప్రదించాలని కోరారు. ఫోటో ఆధార్ కార్డు ఇచ్చి ఫోటో దిగిన యెడల పెన్షన్ కు దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి ఆసరా పెన్షన్ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలూరి ప్రేమ్ కుమార్, దుద్దుకూరి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్లలో పారదర్శకతకు పెద్దపీట

### - మెరిట్ ఆధారంగా గురుకుల సీట్ల భర్తీ - ఐటిడీఏ పీఓ రాహుల్.



**భద్రాచలం,మే 18,(మీడియా టుడే):** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ సీతాలక్ష్మి ఆదేశాల మేరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల గురుకుల విద్యాలయాల ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బాలికల కౌన్సిలింగ్ ప్రక్రియను పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.సోమవారం భద్రాచలం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జరుగుతున్న కౌన్సిలింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. మొత్తం 576 సీట్ల భర్తీ కోసం పదో తరగతి మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించగా, హాజరైన విద్యార్థినిలకు కళాశాలల్లో సీట్లు కేటాయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు, తల్లిదండ్రులతో మాట్లాడిన పీఓ రాహుల్, గురుకుల కళాశాలలో సీటు లభించడం మంచి అవకాశమని, ఏ సబ్జెక్టు వచ్చినా తప్పనిసరిగా అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు.అనంతరం 561 మార్కులు సాధించిన విద్యార్థిని శ్రీజకు మొదటి అడ్మిషన్ ఫారం అందించి కౌన్సిలింగ్ ప్రారంభించారు. 395 మార్కుల వరకు సాధించిన విద్యార్థినిలకు కూడా అడ్మిషన్లు కల్పించినట్లు తెలిపారు.కౌన్సిలింగ్ ప్రక్రియ ఎటువంటి అవకతవకలు లేకుండా ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి, ప్రిన్సిపాల్స్ పర్యవేక్షణలో ప్రశాంతంగా సాగిందని పీఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పద్మావతి, పుల్లమ్మ, రాణి, మాధవిలత, చైతన్య, ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని కలిసిన 6 గ్రామాల సర్పంచులు

### రోడ్డు సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్నాం తారు రోడ్డు ఏపీ అండి



**చిలుకూరు మే 18 (మీడియా టుడే)-:** మోతే మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో. మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఆధ్వర్యంలో. కోదాడ నుంచి రామాపురం నరసింహపురం ఆర్లగూడెం రామచంద్ర నగర్ నుంచి కొండాపురం వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మాణం చేపట్టి ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించాలని. అదేవిధంగా ద్వారకా నగర్ నుంచి నరసింహాపురం వరకు నరసింహాపురం నుంచి ఆకుపాముల వరకు. బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని. అదేవిధంగా ఆయా గ్రామాల సర్పంచులు వారి వారి గ్రామాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ని కలిసి ఉమ్మడిగా మరియు వేరువేరుగా. వినతి పత్రాలు సమర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి సానుకూలంగా స్పందించి. ఆయా రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని అదేవిధంగా ఆయా గ్రామాల అభివృద్ధికి ఆమె ప్రత్యేక నిధుల నుంచి. మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో. ఆకుపాముల సర్పంచ్ విలాస కవి వసుంధర రమేష్ రాజు కోదండరామ పురం సర్పంచ్ బొబ్బిలి లావణ్య వెంకటరెడ్డి రామాపురం సర్పంచ్ వేమూరి సతీష్ ఆర్లెగూడెం సర్పంచ్ గొర్రె సమతా నాగరాజు రామచంద్ర నగర్ సర్పంచ్ పాయల నాగరాజు నర్సింహా పురం ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ ఆకుపాముల మాజీ సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### జిల్లా కలెక్టర్ కె. హరిత




**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే18( మీడియా టుడే ):** జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల పాలనాధికారి చాంబర్ లో భారత ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జన జాతీయ గ్రామ ఉత్సవ్ 2026 సంబంధిత గోడ ప్రతులను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ లో భాగంగా గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో రహదారి, త్రాగునీరు, గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రతి ఇంటికి విద్యుత్ సౌకర్యం, ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ సేవలు అదే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పక్కా ఇండ్లు లేని గిరిజనులకు గృహాలు మంజూరు చేస్తామని, గిరిజనుల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన బెల్లం రాధిక కి అభినందనలు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో హార్టికల్చర్ అధికారిణిగా విశిష్ట సేవలు అందిస్తూ నగర సుందరీకరణ, పచ్చదనం అభివృద్ధికి విశేష కృషి చేసిన బెల్లం రాధిక ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్ డి ఓ )గా పదోన్నతి పొందిన సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారి దంపతులకు పూల మొక్కను మరియు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం పదోన్నతి పొందిన సందర్భంగా ఖమ్మం మునిసిపల్ ఫ్రీడమ్ పార్క్‌లో రాధిక వారిచే "మొక్కను నాటించి పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రుక్మారావు మాట్లాడుతూ, బెల్లం రాధిక మున్సిపల్ హార్టికల్చర్ అధికారిణిగా ఖమ్మం నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దడంలో, పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపొందింపులో విశేష కృషి చేశారని, నగర సుందరీకరణలో ఆమె చేసిన సేవలకు ప్రజల నుంచి, అధికార వర్గాల నుంచి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆమె తన విధుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వెంకట్ రెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారులు కే.నరేందర్, యన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలో 2కే రన్, పిట్, యాక్టివ్ కార్యక్రమం

### చిన్నంబావి మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 18** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలో భారీ స్థాయిలో 2కే రన్, ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సూర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, క్రీడాకారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభమైన 2కే రన్ గ్రామ, మండల కేంద్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాయామం ప్రాముఖ్యతను చాటిచెప్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణ అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. ప్రతి రోజూ యోగా, రన్నింగ్, వాకింగ్ వంటి శారీరక వ్యాయామాలను అలవాటు చేసుకుంటే శరీర దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక చైతన్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, 108 సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్ వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిపల్లి గ్రామం లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి

### గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్

### ఉప సర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి





**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 18** చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ ఐక్య సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి, బాగ్గరి నరసింహారెడ్డి, ఐకేపీ సిబ్బందితో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు తమ వరి ధాన్యాన్ని మధ్యవర్తులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులు తీసుకొచ్చే ధాన్యానికి తగిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ధాన్యం శుభ్రంగా, తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా రైతులకు గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, ఉపసర్పంచ్ మాధవి మాధవరెడ్డి, వార్డ్ మెంబర్లు, దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, మహేశ్వరమ్మ సత్యారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ గౌడ్, సుకుమారు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురలు, రైతులు, గ్రామపెద్దలు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరపేదలకు వరం

### -ఎమ్మెల్సీ డా.యాదవ రెడ్డి



**మర్కూక్ మే 18(మీడియా టు డే )** ముఖ్యమంత్రి సహాయనిధి నిరపేదలకు వరం అన్నారు.ఎమ్మెల్సీ డా.యాదవ రెడ్డి.మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన సిలివేరి లక్ష్మికి మంజూరైన 18000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం వారి కుమారుడు సిలివేరి వినోద్ గౌడ్ అందజేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డా.యాదవ రెడ్డి.వారితో పాటు మర్కుక్ మండలం బిఆర్ఎస్వి అధ్యక్షుడు మదన్ గౌడ్,వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# ఖర్చులు పెరిగాయి జీతాలు పెంచండి

## ఎమ్మెల్యే కు వేడుకున్న ఆశా వర్కర్లు



**భైంసా మే 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు 18 వేల రూపాయలు చెల్లించాలని సోమవారం భైంసా పట్టణం లోని ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాసానికి చేరుకొని ఎమ్మెల్యే కువినతి పత్రం అందచేశారు అనంతరం పలువురు ఆశ వర్కర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశలకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఆశాలకు వేతనాలు చెల్లించకపోతే విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు.ప్రజలు యొక్క సేవా చేస్తున్నప్పుడికి తక్కవ జీతాలతో పని చేస్తున్నాము కుటుంబ పోషణ భారంగా ఉంది జీతాలు సరిపోవడంతో లేదు ఉన్న జీతాలు కూడా సమయానికి రావడం లేదని 18 వేలు జీతాలు ఇచ్చి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు రావాలని కోరారు.

# ఇంటర్వ్యూలు



**రాయికల్-మీడియా టుడే-మే 18:**
రాయికల్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ...మైనారిటీకార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సి కార్పొరేషన్ కు 48మంది దరఖాస్తులను చేసుకోగా...43 మంది హాజరైనట్లు, మైనార్టీ కార్పొరేషన్ కు 40 మంది దరఖాస్తు చేసుకోగా...37 మంది హాజరైనట్లు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. ఇందులో ఎంపిఓ సుష్మ, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ షాప్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 18**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ నూతనంగా ఏర్పాటు చేసిన 'సోలార్ పవర్ షాప్'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయంగా సౌర శక్తి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు తమ ఇండ్లపై, వ్యాపార సముదాయాలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని, అలాగే పర్యావరణానికి మేలు చేసినవారవుతారని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఇలాంటి అధునాతన సోలార్ పరికరాల దుకాణం అందుబాటులోకి రావడం అభినందనీయమని, ప్రజలకు సౌర శక్తిపై మరింత అవగాహన కల్పించేలా నిర్వాహకులు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యజమానులు జలీల్, వ్యాపారస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాయికల్-మీడియా టుడే-మే 18:**
రాయికల్ మండలం అల్లిపూర్ 33కేవి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ పనుల కారణంగా మంగళవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అల్లీపూర్, కిష్టంపేట, సింగారావుపేట, శ్రీరామనగర్, కుర్మపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## శివార్ వెంకటాపూర్ హనుమాన్ దేవాలయని సందర్శించన షోషల్ ఆడిటర్ డి ఆర్ పి దిలీప్ కుమార్

**మర్కూక్ మే 18(మీడియా టు డే )**



పురాతనమైనటువంటి శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేసే పతంలో ప్రభుత్వం ధూప దీప నైవేద్యం పథకాన్ని ఆరంభించింది. అందులో భాగంగా ప్రతినిత్యం ధూపదీప నైవేద్య దేవాలయాలు ఏవైతే ఉన్నాయో వాటిని ప్రతినిత్యం ధూపదీప నైవేద్యాలు అందుతున్నాయా లేదా అని సామాజిక తనిఖీ అధికారి షోషల్ ఆడిటర్ డి ఆర్ పి దిలీప్ కుమార్ పలు దేవాలయాలను పాములపర్తి మర్కూక్ శివారు వెంకటాపూర్ గ్రామాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ దేవాలయ అర్చకులు గ్రామ పెద్దలు అధికారుల బృందము పలువురు పాల్గొన్నారు.

# ఈ నెల 19న జిల్లాకు రాష్ట్ర ఎస్. సి., ఎస్. టి. కమిషన్ సభ్యులు రాక

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే18( మీడియా టుడే):**



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ ఈ నెల 19వ తేదీన జిల్లాకు రానున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని చింతల వానపల్లి మండలం కర్జవెల్లి గ్రామపంచాయతీ పరిధిలో తమ కుటుంబాలను పోషించుకునేందుకు గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములలో సాగు అవుతున్న పంటలను అటవీశాఖ అధికారులు ధ్వంసం చేసి భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని పోడు రైతులు చేసిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర కమిషన్ సభ్యులతో కలిసి విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. దాదాపు 50 షెడ్యూల్ కులాలకు చెందిన కుటుంబాలు కుటుంబానికి 2/3 ఎకరాల చొప్పున పంట సాగుపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని, అటవీ శాఖ అధికారులు తమ పంటను ధ్వంసం చేయడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు బాధితులు దరఖాస్తులో పేర్కొన్నారని, ఈ విషయమై క్షేత్రస్థాయిలో సందర్శించి విచారించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 18**



ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీస్ అధికారులను కోరారు.ప్రతి సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా ఎలాంటి సమస్యలున్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి వచ్చిన 41 ఫిర్యాదుదారులు నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదుదారులలో ముఖ్యంగా కుటుంబ కలహాలు భార్యాభర్తల, సమస్యలు, తండ్రీ కొడుకుల సమస్యలు, భూతగాదాలు, కొట్లాటల సమస్యలు, వివిధ కేసుల పురోగతులపై తమ సమస్యలను తెలియజేశారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్న వెంటనే 8712659973 నంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ వాట్సాప్ నంబర్ నేరుగా జిల్లా ఎస్పీ గారిచే నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల విధులు కేటాయించిన అధికారులు సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే18:**
సరస్వతి అంత్య పుష్కరాల అధికారులు అధికారులు, సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పుష్కర విధులు కేటాయించిన అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఈ 12 రోజులు చాలా ప్రధానమని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుకున్నామని, ఆవిధంగానే అంత్య పుష్కరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన విధులను బట్టి ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని ఆదేశించారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి మెమోలు జారీ చేయాలని, తగు చర్యలు నిమిత్తం ఆయా శాఖలకు సిఫారసు చేయనున్నట్లు ఆయన స్పష్టంచేశారు. 21వ తేదీ ఉదయం 5.30 గంటలకు పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి రోజు స్వామీజిలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటో కాల్ పాటించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమాచారం సమగ్రంగా అందించేందుకు కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని, అలాగే వాకి టాకీ ద్వారా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ 12 రోజులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా గజ ఈతగాళ్ళతో నాటు పడవల ద్వారా పహారానిర్వహించనున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా షటిల్ బస్సులు నడపాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో 50 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

## -మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 18 :**
సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రూ.237 కోట్లు రైతుల ఖాతాల్లో జమ రికార్డు స్థాయిలో వారంలో 80 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు వచ్చే వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం. రైతులకు ఇబ్బందులు రానివ్వం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంలో 50 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని, వచ్చేవారం లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా నిర్దేశించామని, ఇప్పటి వరకు రైతులకు 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. కరీంనగర్ జిల్లాలో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో 3.61 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటికీ 3 లక్షల ఒక వెయ్యి మెట్రిక్ టన్నులు కొనుగోళ్ల కోసం వచ్చిందని తెలిపారు. వచ్చిన ధాన్యం నుండి ఒక లక్ష 58 వేల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు ఇందుకు సంబంధించి 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రానున్న వారంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ఉన్నామని అన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. రానున్న రెండు వారాలు మరింత కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల సమస్య ప్రధానంగా కనిపిస్తోందని, లోకల్ హమాలీలను ప్రోత్సహిస్తూ ఈ సమస్యను అధిగమించాలని మంత్రి సూచించారు. ధాన్యం రవాణాకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారాలు ఇచ్చామని, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ కు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి హమాలీల సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ధాన్యం లోడు పూర్తయిన ప్రతి వాహనం 24 గంటల్లోగా మిల్లులో అన్లోడ్ అయ్యేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎక్కువ పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేస్తూ ఇంటర్మీడియట్ గోదాములను స్టోరేజీ కోసం వినియోగించాలని సూచించారు.మిల్లర్లకు అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని, అదే రీతిలో రబీ ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లు అధికారులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తనీయవద్దని అన్నారు.ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, రైస్ మిల్లులు, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యూయార్క్‌లో హరీష్ రావుతో గుల్లపు మచ్చేందర్ భేటీ

## - నారాయణఖేడ్ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ

**యువత ఉపాధి, రైతుల సంక్షేమం, మహిళల భద్రత, గ్రామీణాభివృద్ధిపై కీలక చర్చలు**



**నారాయణఖేడ్, మే 18:**
అమెరికాలోని న్యూయార్క్ నగరంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుల్లపు మచ్చేందర్ సోమవారం ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయ పరిస్థితులు, నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సమస్యలు, యువత భవిష్యత్తు, మహిళల భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, సాగునీటి కొరత, పాడైన రహదారులు, విద్యుత్ ఇబ్బందులు, రైతుల ఆర్థిక కష్టాలు, యువత నిరుద్యోగం వంటి అంశాలను హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లినట్లు మచ్చేందర్ తెలిపారు.యువత ఉపాధి కోసం ఇతర నగరాలకు వలస వెళ్లకుండా నారాయణఖేడ్‌లోనే పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండటంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.మహిళల భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల పరిస్థితులు, విద్యార్థుల భవిష్యత్తు, డ్రగ్స్ ప్రభావం వంటి సామాజిక సమస్యలపైనా సమావేశంలో చర్చ జరిగింది.అమెరికాలోని తెలంగాణ ఎన్ఆర్ఐల సహకారంతో విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎటిఏ, టిటిఏ, మాట సంస్థల ప్రతినిధులతో కూడా సమావేశమై తెలంగాణ అభివృద్ధిపై అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ సమావేశంలో మహేష్ తన్నీరు, రామ్ లక్ష్మణ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, భాస్కర్, బుచ్చిబాబు, అరవింద్, వినయ్ తదితర తెలంగాణ ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.అనంతరం న్యూయార్క్ నగరంలోని బ్రాడ్‌వే వీధుల్లో కలిసి నడుస్తూ తెలంగాణ రాజకీయాలు, నారాయణఖేడ్ ప్రజల ఆశలు, భవిష్యత్ సేవా కార్యక్రమాలపై ఆత్మీయంగా చర్చించారు.ఈ సందర్భంగా గుల్లపు మచ్చేందర్ మాట్లాడుతూ,"నారాయణఖేడ్ ప్రజల అభివృద్ధి, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం, మహిళల భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం" అని తెలిపారు.

# ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**పాలకుర్తి: మే 18, మీడియా టుడే న్యూస్:-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల కమిటీని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద సోమవారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు కీలకపాత్ర పోషించారని తెలిపారు. సకల జనుల సమ్మె, రాస్తారోకో, రైలు రోకో, వంటావార్పు వంటి ఉద్యమ కార్యక్రమాల్లో ముందుండి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఉద్యమంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ దేవ్ సింగ్, జిల్లా ఉద్యమకారులు బోరెడ్డి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు అనుముల అంజిరావు, మండల ఉపాధ్యక్షులు ఎడవెల్లి దండయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరెండ్ల మార్కండేయ, నియోజకవర్గ కన్వీనర్ సంగి వెంకన్న, సలహాదారులు ఆరూరి సోమయ్య, గుగ్గిల్ల ఎల్లన్న, కోశాధికారి గాదపాక మహేందర్, గాదపాక యాకయ్య (కోట), సింగ మహేందర్ రాజు, పనికిరా చేరాలు, ఎడవెల్లి కొమరుమల్లు, టి. తిరుపతి రెడ్డి, గూడూరు లెనిన్, ఎడవెల్లి నాగన్న, కమ్మగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ మైనారిటీల సమస్యలపై జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నత స్థాయి సమీక్ష




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 18**
ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రణాళికలు రూపొందించుకొని, పకడ్బందీగా అమలు చేయాలనీ జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మైనారిటీల సమస్యలు, విద్యాసంస్థల బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలతో పాటు, ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద జిల్లాకు మంజూరైన మూడు టెమ్రీస్ పాఠశాలల భవనాల ప్రారంభోత్సవాలు, నియోజక వర్గాల వారీగా సమస్యలపై మంత్రి సమీక్షించారు. ప్రత్యేక మైనారిటీ డిగ్రీ కాలేజ్, ఖబ్రస్తాన్‌లకు కాంపౌండ్ వాల్స్, నీరు, లైటింగ్ వసతులు, యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, బోథ్ నియోజకవర్గ పరిధిలోని బోథ్, నెరడిగొండ, ఇచ్చోడ షాదీ ఖానా పనులకు నిధుల విడుదల, పేద వితంతువులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పై సుదీర్ఘంగా చర్చించి, నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, టెమ్రీస్ సెక్రటరీ ఫహీమ్ ఖురేషి, సెక్రటరీ షఫీయుల్లా, మైనారిటి సంక్షేమ అధికారి కలీం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ రెడ్డి తో కలిసి జలమండలి అధికారులకు వినతి సమర్పించిన ఆకారపు అరుణ్ పటేల్

**కాలుష్య నీరు, పాడైన మాన్‌హోల్‌లు, పైప్‌లైన్**

**సమస్యల పరిష్కారానికి చర్యలు కోరిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, మే 18 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గంలో తాగునీరు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జలమండలి కార్యనిర్వాహక సంచాలకురాలు పంకజకు వినతిపత్రం సమర్పించారు. ఆకారపు అరుణ్ పటేల్‌తో కలిసి సోమవారం ఆమెను కలిసి పలు సమస్యలను వివరించారు.వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, ఈస్ట్ శ్రీనివాసపురం, మధురనగర్ ప్రాంతాల్లో కలుషిత తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. రామ్ రెడ్డి నగర్ వీధి నెంబర్-2లో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని, వెంకట్ రెడ్డి నగర్‌లో పాడైన మాన్‌హోల్‌ల మరమ్మతులు చేపట్టాలని, ఈస్ట్ శ్రీనివాసపురం, మధురనగర్ ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌లు వేయాలని అధికారులను కోరారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు తాగునీరు, మురుగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కలుషిత నీటి వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటోందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ భగాయత్, బాలకృష్ణ నగర్, సత్యనగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, శ్రీనగర్ కాలనీ ప్రాంతాల్లో ఇప్పటికే కాంట్రాక్టులు పూర్తయిన పనులను వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, మహేందర్ ముదిరాజ్, జగదీష్, అశోక్, బాలచందర్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసి తరలించిన ధాన్యం సి ఎం ఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 18, 2026: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లర్లు ధాన్యం సి.ఎం.ఆర్. ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా గోదాములు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గత ఖరీఫ్ లక్ష్యాలు పూర్తి చేసిన రైస్ మిల్లర్లు ఈసారి కేటాయించిన ధాన్యం లక్ష్యాల సాధన ప్రారంభించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని, రోజుకు 10 నుండి 15 లారీలు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు అవసరమైన హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి సి కృషితో పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు వస్తాయి

**ఏఐటీయూసీ గుర్తింపు సంఘం కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలం**

**రాబోయే రోజుల్లో ఐఎన్టీయూసీ విజయం ఖాయం : నాయకులు**



మందమర్రి / మీడియా టుడే, మే 18 2026: మందమర్రి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య దేవి భూమయ్య నరేందర్ లు మాట్లాడుతూ..గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అని విమర్శించారు. రెండు సంవత్సరాల ఆరు నెలలు నుండి కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేకపోయారని ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ కార్మిక అనుబంధ సంస్థ టీబీజీకేఎస్ చేసింది ఏమీ లేదు అలాంటిది ఎన్నో కార్మిక సమస్యలను పోరాడి సాధించిన ఐఎన్టీయూసీని నిందించడం సరైనది కాదు అన్నారు.కార్మికుల సమస్యలు కేవలం తెలంగాణ కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలోనే పరిష్కారం అవుతాయని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐఎన్టీయూసీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ఐఎన్టీయూసీ నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు, మంత్రులను ఎప్పటికప్పుడు కలిసి కార్మికుల సమస్యలను వివరించామని చెప్పారు. వచ్చే నెల జూన్లో 300కు పైగా డిపెండెంట్ ఉద్యోగాల అపాయింట్మెంట్ లెటర్లు వారి ఇళ్లకు చేరనున్నాయని వెల్లడించారు.గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ ఇప్పటివరకు కార్మికులకు ఉపయోగపడే విధంగా పని చేయలేదని, కార్మికులు ఈ విషయాన్ని గమనించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలోపి. వెంకటస్వామి,ఆర్. శ్రీనివాస్, కె. ఒదేలు,డి. చంద్రశేఖర్, బిక్షపతి ఆంజనేయులు,బి. సదయ్య,కె. తిరుపతి,ఎస్. రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తక్షణ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



భూపాలపల్లి/ కాటారం మీడియా టుడే మే 18 ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కాటారం మండలంలోని అన్నపూర్ణ రైస్ మిల్లు, ఇంగుడు లోని పిఏసీఎస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుల్లో ధాన్యం దిగుమతులు, నిల్వలు, నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లుల్లో నిల్వ ఉంచిన ధాన్యం స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని మిల్లర్లకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే అన్‌లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, వాహనాలు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అక్నాలెడ్జ్‌మెంట్‌లను వెంటనే క్లియర్ చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను మిల్లర్లు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వ, రవాణా, రికార్డు నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు.అదేవిధంగా జిల్లాలో ట్యాబ్ ఎంట్రీల ప్రక్రియను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం ట్యాబ్ ఎంట్రీలు 24 గంటలలోపు నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్,సహకార అధికారి వాలియా నాయక్, సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు - మేడ్చల్ కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం**

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి(మీడియా టుడే)(మే 18): ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు, జోనల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలని, జనసాంద్రతను బట్టి చౌకధరల దుకాణాల పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో పీహెచ్‌సీలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో వసతులు మెరుగుపరచాలని, గర్భిణీలు, చిన్నారులకు పోషకాహారం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. గృహహింసకు గురవుతున్న మహిళలకు అండగా నిలిచే సఖి కేంద్రాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నేషనల్ హైవే విస్తరణ పనులు వేగవంతం చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకుని ట్రాన్స్‌ఫార్మర్లు, వీధి దీపాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హాస్టళ్లలో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యేలు సూచించగా, జవహర్‌నగర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభానికి పరిపాలన అనుమతులు లభించాయని మంత్రి తెలిపారు. పాత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో సీలింగ్ లీకేజీలు, మరమ్మతుల సమస్యలను వర్షాకాలానికి ముందే పరిష్కరించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్డీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ జంది రమేష్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు శిరీష, శ్రీదేవి, జాన్సి, జిల్లా మరియు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 18 జిల్లాలో గిరిజన ప్రాంతాల అభ్యున్నతి కోసం వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం నీతి ఆయోగ్ సీఈఓ అధ్యక్షతన, సంబంధిత అదనపు కార్యదర్శులతో కలిసి నిర్వహించిన 49వ ఈసీ సమావేశంలో ఆయన కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీసి హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆదిలాబాద్ జిల్లా పరిపాలన విభాగం సమర్పించిన రూ.5.79 కోట్ల విలువైన ప్రాజెక్టులపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సమగ్ర నివేదికను వివరిస్తూ, జిల్లాలో గిరిజన ప్రాంతాల అభ్యున్నతి కోసం వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టనున్నామని తెలిపారు. అందులో భాగంగా నార్నూర్ బ్లాక్‌లో శాస్త్రీయ పద్ధతులు, మార్కెట్ లింకేజీల ద్వారా ల్యాక్ (లక్క) సాగును ప్రోత్సహించడానికి ?40 లక్షల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 12 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైందని, ప్రస్తుతం మరో 8 గ్రామాలకు విస్తరించి మొత్తం 20 గ్రామాల్లో దీనిని అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ ల్యాక్ సాగు ద్వారా సుమారు 370 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరడమే కాకుండా, ఏడాదికి ?15 లక్షల పెట్టుబడితో దాదాపు ?21 లక్షల ఆదాయం లభిస్తుందని వివరించారు. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా దీనికి మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నామని, రైతులకు అవసరమైన సాంకేతిక శిక్షణను ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, సాంకేతిక శిక్షణ సంస్థల సహకారంతో అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లాలో వాతావరణ మార్పులను తట్టుకునేలా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ?3.8 కోట్ల వ్యయంతో 'వాడీ సాగు, సమగ్ర వ్యవసాయ ప్రాజెక్టు' (క్రింద బోర్ వెల్స్ రీఛార్జ్ నిర్మాణాలు, ఫార్మ్ పాండ్స్, తోటల పెంపకం వంటి పనుల చేపట్టనున్నామని తెలిపారు. ఇప్పటికే 90 ఎకరాల్లో దీనిని పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా అమలు చేశామని, తద్వారా 286 మంది గిరిజన రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ మూడు అంచెల సాగు విధానం ద్వారా రైతులకు స్వల్పకాలికంగా కూరగాయల సాగుతో ఏడాదికి ?40,000 నుండి ?60,000 వరకు, ఉద్యానవన పంటల ద్వారా దీర్ఘకాలికంగా ?60,000 నుండి ?2 లక్షల వరకు వార్షిక ఆదాయం లభిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టుకు కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), ఉద్యానవన పరిశోధనా సంస్థలు, ఐటీడీఏ నర్సరీల ద్వారా అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తున్నట్లు ఆయన ఉన్నతాధికారులకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీఓ రవీందర్, నీతి ఆయోగ్ ప్రోగ్రాం అధికారి రాహుల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, మే 18, మీడియా టుడే న్యూస్:- ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారాలను వేగవంతం చేయాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్, వార్డు నంబర్ 1 కు చెందిన కె. రేణుక, తనకు ఇల్లు లేదని, కిరాయికి ఉంటున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకు మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు. కంచనపల్లి గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన జీగిని నరేష్, తనకు పెంకుటిల్లు ఉందని, ఆ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయిందని, గృహ, వస్తు, ధన నష్టం వాటిల్లిందని, ఈ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించుటకు కోసం దరఖాస్తు చేసియున్నారు. యశ్వంతాపూర్ గ్రామం, జనగామ మండలానికి చెందిన బొల్ల మహేష్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో చోటు కల్పించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. కుందారం గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన ఆర్. రమ, తను చాలా నిరుపేదలం అని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు అందించినారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈవో రాణా రాజు, జనగామ మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సీపీఓ చిన కోట్యా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు ప్రక్రియ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 18 నిర్మల్ జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సోమవారం కలెక్టర్ భవేశ్ మిశ్రా, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన పంటల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలో కూడా తూకం వేసిన ధాన్యం నిల్వ ఉండకూడదన్నారు. అలాగే తేమ శాతానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేయాలన్నారు. అవసరం అయితే సరిహద్దు జిల్లాల నుంచి అదనంగా లారీలు, హమాలీలను సమకూర్చుకోవాలని చెప్పారు. ఇంకనూ ఎక్కడైనా ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు అన్వేషించాలని వివరించారు. ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యం తరలింపు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో యువజన, క్రీడలు

**- పర్యాటక శాఖ వారోత్సవాలు ప్రారంభం**

**పర్యాటక పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**

**ప్రజల్లో పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(మీడియా టుడే)(మే 18): తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నుంచి ఈనెల 23 వరకు యువజన మరియు క్రీడల శాఖతో పాటు పర్యాటక శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, జిల్లా పర్యాటక అధికారి ఐ. విజయకుమారి తెలిపారు. సోమవారం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటక పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు హాజరై పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మెల్యేలు మల్లా రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, కృష్ణా రావు,వివేకా నంద గౌడ్,జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, ప్రజల్లో పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

## జవహర్నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: నాగారం మే 19 ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ హెచ్చరించారు. జవహర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి నాగారం, బాలాజీ నగర్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సూరెన్స్, పొల్యూషన్, వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను తనిఖీ చేసి 400కు పైగా వాహన దారులకు చలాన్లు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ శివశంకర్ మాట్లాడుతూ.. ఎంతోమంది డ్రైవర్లు రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులు ఇబ్బందులకు గురవడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు, కార్లు కూడా రాంగ్ రూట్లో వెళ్తున్నట్లు గుర్తించామన్నారు. ఇక నుండి రాంగ్ రూట్లో వాహనాలు వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ డ్రైవ్ లో ఎస్సైలు ఇంద్రారెడ్డి, జోజి తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డికి రైతుల ఘన సన్మానం



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 18 ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డిని సోమవారం రైతులు ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతులు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలతో కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు ఈ సత్కారం చేసినట్లు రైతులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తాన ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో కొత్తగా కొనుగోలు కేంద్రాలతో పాటు, పంట నిల్వల కోసం తాత్కాలిక గోడౌన్ల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.కొంతమంది కావాలనే కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు ఎలాంటి వదంతులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధరకే ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి ,మార్కెట్ కమిటీ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీలు సోయం తులసీదాస్, అగ్గు రమేష్, మావల సర్పంచ్ శేఖర్, శ్యామ్ జాదవ్, శ్రీకర్ గౌడ్, కినక బాపురావు,శ్రీనివాస్ గౌడ్, కుమ్ర లాల్ సావ్, కినక నరేష్, రైతులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్షిప్ స్పెషల్ డ్రైవ్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , మే 18 : కలెక్టరేట్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చిత్రా మిత్రా, ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , ఇంచార్జ్ నోడల్ ఆఫీసర్ తిరుపతి రావ్, డిప్యూటీ లేబర్ ఆఫీసర్ ప్రసాద్ మరియు సూపరింటెండెంట్ రాజేశ్వర్ రావు , కలెక్టరేట్ ఏ. ఓ. సుధాకర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, సెక్రటరీ ఊటూరి రాధ కృష్ణ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూట్ మెంబర్ ఈ. వి. శ్రీనివాస్ రావు, మెంబర్స్ కే. కృష్ణ మూర్తి , జి. ఓంకార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కందాల కృష్ణ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం



నడిగూడెం, మే 18( మీడియా టుడే)-: నడిగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కందాల కృష్ణ అనారోగ్యంతో మృతిచెందడం పట్ల ఖమ్మం జాగృతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కేతగని రాజశేఖర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రూ.5,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో నడిగూడెం ఆర్ఎంపీ ఉ పీఎంపీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దున్న వీరబాబు, అధ్యక్షులు ఏ. శ్రీరాములు, కార్యదర్శి సైదులు, కోశాధికారి వీరబోయిన సైదులు, డి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103